ప్రజాస్వామ్య పరిరక్షణ యాత్రను అడ్డుకోవడం హేయమైన చర్య

విశాలాంధ్ర-ఆమదాలవలస: శాంతియుతంగా రాహుల్ గాంధీ చేపట్టిన ప్రజాస్వామ్య పరిరక్షణ యాత్ర ను అడ్డుకోవడం, అరెస్టులు చేయటం ప్రశ్నించే గొంతును నిలువరించడం హేయమైన చర్య అని కాంగ్రె స్ పార్టీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి సనపల అన్నాజీ రావు ధ్వజమెత్తారు. కోర్లకోటలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అన్నాజీ రావు మాట్లాడుతూ గడిచిన ఎన్నికల్లో జరిగిన అవకతవకలు మరియు దొంగ ఓట్లు పోలింగ్ శాతం గణనీయంగా పెరగడంపై రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి వేస్తున్న పునాది అని ఆయన అన్నారు. పోరాటానికి దేశ మొత్తం మద్దతు తెలియజేస్తుందని ప్రతిపక్ష నాయకుడి హెూదాలో పార్లమెంట్ నుంచి ఎన్నికల కమిషన్ వరకు చేపట్టిన ప్రజాస్వామ్య పరిరక్షణ యాత్రలో 300 మంది ఎంపీలకు పైగా మద్దతు తెలియజేశారు. ఆయన చేస్తున్న పాదయాత్రకు దేశవ్యాప్తంగా సంఘీ భావం లభించిందని తెలియజేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ యాత్ర పై బిజెపి, ఎన్నికల కమిషన్ కుటిల బుద్ధి చూపించి రాహుల్ గాంధీని, ప్రియాంక గాంధీ ని మరియు ఇండియా కూటమి నాయకులను ఎన్నికల కమిషన్ వద్ద అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అని తెలిపారు. ఎన్నికల సంఘం బిజెపి రాహుల్ గాంధీ అడుగుతున్న ప్రశ్నలకు సమా ధానం చెప్పలేక భయపడుతున్నారు అని అన్నారు. తప్పు చేయకపోతే ఇండియా కూటమి పెట్టిన డేటాను ఎందుకు తొలగించారని విమర్శించారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఇండియా ప్రశ్నలకు కమీషన్ సమాధా నం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యానికి తూ ట్లు పొడిచేలా కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సంఘం వ్యవ హరించటం అప్రజా స్వామీకం కాదా అని నిలదీశారు. ఎన్నికల కమిషన్ స్పందించకపోతే ఇది ఆరంభ పోరా టమే అని ముందు ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటాలను ఉధృతం చేస్తామని తెలిపారు. రాజ్యాంగం మనకి కల్పించిన హక్కులని కేంద్ర ప్రభుత్వం హరిస్తోందని తెలియజేశారు.

నవోదయలో సీటు సాధించిన ఐరిస్ విద్యార్థిని ఐశ్వర్య

విశాలాంధ్ర-రణస్థలం: మండల కేంద్రం లో గల ఐరిస్ సాకల్య పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి చదువుతున్న లోచర్లపాలెం గ్రామం కు చెందిన సింక ఐశ్వర్య, తండ్రి వెంకటరమణ, నవోదయలో సీటు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆహ్వానం మేరకు మండల విద్యాశాఖ అధికారి త్రినాధరావు పాఠశాలను సందర్శించి ఐశ్వర్యను అభినందించారు. పాఠ శాల డైరెక్టర్ కొమనాపల్లి హరిక్రిష్ణ మాట్లాడుతూ మన శ్రీకాకుళం జిల్లా నవోదయలో 9వ తరగతిలో భర్తీకావాల్సిన ఒక్క సీటు కోసం 800 పై చిలు కు విద్యార్థిని విద్యార్థులు ఈపరీక్షలో పాలుపంచుకోగా, జిల్లాలో ఆ ఒక్క సీ టు ను మన ఐరిస్ సాకల్య స్కూల్‌లో చదువుతున్న విద్యార్థి ఐశ్వర్య కైవ సం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇంతటి ఘనత సాధించి ఐరిస్ సాకల్య పాఠశాలకు మంచి పేరును తెచ్చిపెట్టిన ఐశ్వర్య కు మరియు తల్లితండ్రులకు అభినందనలు తెలుపుతూ మిగతా విద్యార్థులు కూడా స్ఫూర్తి గా తీసుకొని పోటీ రంగంలో మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హిందూస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ట్రైనర్ సతీష్, కళావెంకటరావు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల్లో దోమల నివారణకు ప్రత్యేక డ్రైవ్

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: గ్రామాల్లో దోమల నివారణ కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎంపీడీవో కుప్పిలి ఫణీంద్ర కుమార్ తెలిపారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులకు దోమల నివారణ మందులు, దోమల లార్వా నిర్మూలన మందులును ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా ఆరోగ్య దృష్ట్యా దోమల నివారణ కోసం ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించేందుకు అవసరమైన మం దులు సిద్ధం చేసిందని తెలిపారు. ఈ మందులను పిచికారి చేయడం ద్వారా దోమలను, దోమల నార్వా ను పూర్తిగా నిర్మూలించవచ్చని ఆయన తెలిపారు. అందుకోసం ముఖ్యంగా పెంట కుప్పలు, మురికి కాలువలు, బావులు వద్ద, డ్రైన్లలో పిచికారి చేయాలని కార్యదర్శలకు సూచించారు. అయితే వీటితోపాటు పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, రానున్నది వర్షాకాలం కావడం వలన త్రాగిన కొబ్బరి బొండాలు డొక్కులను గ్రామానికి దూరంగా పారవేయాలని, ఇల్లు ఊడ్చిన చెత్తా, చెదారాన్ని డ్రైన్లలో పారిపోయి వద్దని, గ్రామానికి వస్తున్న చెత్త బండి ద్వారా గ్రామం బయట వేయాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు, కార్యాలయ ఏవో ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

జలుమూరులో ఘనంగా డీ వార్మింగ్ దినోత్సవం

విశాలాంధ్ర-జలుమూరు: మండల కేంద్రం జలుమూరు ప్రభుత్వ బాలురు హైస్కూల్లో మంగళవారం జాతీయ నులుపురుగుల నివారణ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. బాలురు హైస్కూల్ లో జరిగిన కార్యక్రమంలో జలుమూరు వైద్యాధికారిని జి సుజాత, ఎంపీడీవో ఈ ఉమామహేశ్వరరావు, మండల విద్యాశాఖ అధికారి బమ్మిడి మాధవ రావు ,వైద్య సిబ్బంది హై స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు. జలుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 5887 మందికి పిల్లలకు గాను 5756 పిల్లలకు మందులు పంపిణీ జరిగిందని వైద్యాధికారిణి సుజాత తెలిపారు.

నులిపురుగులను నులిమేద్దాం

- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నులిమేద్దామని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మంగ ళవారం ఎన్ టి ఆర్ మునిసిపల్ హై స్కూల్‌లో జరిగిన మాత్రలు పంపిణీని జిల్లా కలెక్టర్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు, కిశోర బాలల కడుపులో నులిపురుగులు ఉన్నట్లయి తే పోషకాహార లోపం, రక్తహీనతతో నీరస పడతా రని, శారీరక, మానసిక ఎదుగుదల లోపాలకు గురవుతారని తెలిపారు. గత రెండు వారల నుంచి విద్యార్థులకు, పిల్లల తల్లిదండ్రులకు, సిబ్బందికి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అంగన్వాడీలు, పాఠశాలలు, కళాశాలల్లో ఉచితంగా ఇవ్వబడే అల్బెండజోల్ 400 మి.గ్రా. మాత్ర ద్వారా నులిపురుగుల సంక్రమణను సులభంగా నిర్మూలించవచ్చునని అన్నారు. జిల్లాకు ఆల్బెండజోల్ 400మి.గ్రా టాబ్లెట్స్ 5,03,800 వచ్చాయన్నారు. ఈ టాబ్లెట్స్ జిల్లాలో మండల పరిధిలో పి.హెచ్.సి.వైద్యాధికారి, ఎం.పి.డి.ఓ., ఎం. ఇ.ఓ., సి.డి.పి.ఓ. మరియు సి.ఆర్.పి. ల పర్యవేక్షణలో అన్ని పాఠశాలలకు మరియు అంగన్వాడి కేంద్రాలుకు 8వ తేది నాటికి ఈ మాత్రలు పంపిణి చేయడం జరిగిందన్నారు. ప్రతి పాఠశాలకు ఒక ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షకుడుగా నియ మించడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ మలేరియా ఆఫీసర్ డా బి. మీనాక్షి, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. కె. అనిత, డిపిఓ ఇ. వెంకటరావు, మలేరియా మేనేజర్ అప్పలనాయుడు, మెడి కల్ ఆఫీసర్స్, ఉపాధ్యాయులు, ఆషా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులుగా నమోదు చేసుకోండి

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: కౌలు రైతులు తమ, తమ వివరాలను స్థానిక వీ. ఆర్. ఓ. వద్ద నమోదు చేసుకోవాలని సరుబుజ్జిలి మండల వ్యవసాయ శాఖ అధికారి కే. మన్మథరావు తెలియపరిచారు. మీ వివరాలు నమోదు చేసుకోవటం వలన రేపు మీరూ కౌలు రైతులుగా గుర్తింపు పొందుతారని, తద్వారా కొన్ని ప్రభుత్వ పథకాలికి, సబ్సిడీ ఎరువులు వంటి వాటికీ అర్హులు కాగలరని అన్నారు. మండలంలో మొత్తం 12 వేల ఎకరాల సాగుభూమి ఉండగా ప్రస్తుతం 642 టన్నులు యూరియా దిగుమతి అయిందని ఇందులో 460 టన్నులు ఆర్. బి. కే లకు తెప్పించామని అన్నారు. ఎకరాకు మూడు దఫాలుగా 75 కేజీలు మాత్రమే వినియోగించాలని అన్నారు. అదనముగా వినియోగించటం వలన ఎరువు వృధా అవుతుందని, అనవసర పురుగుల మందులు, ఎరువులు ఎక్కువ మోతాదులో వాడటం వలన నేల సారవంతం కోల్పోతుందని అన్నారు.

సారవకోట కేజీబీవీలో నులు పురుగుల నివారణ దినోత్సవం

విశాలాంధ్ర-జలుమూరు: మండల కేంద్రం సారవకోట కేజీబీవీ పాఠశాలలో మంగళవారం నులు పురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. బాలబాలికలలో పొట్ట పరుగులు నులిపురుగులు ఉండడం వలన రక్తహీనత కలుగుతుందని దీనివలన అనేక రోగాలు వస్తాయని ఎంపీడీవో మురళీమోహన్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తో పాటు డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్ రావు, కేజీబీవీ ప్రత్యేక అధికారిని అరుణ నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్పొరేట్ సంస్థలకు రైతుల భూములు ధారాధత్తం

ఉద్దానంలో కార్గో ఎయిర్ పోర్ట్‌ను వ్యతిరేకించండి
సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ

విశాలాంధ్ర-పలాస-మందస: భారతదేశంలో విమానాశ్రయాల ..కార్గో విమానాశ్రయాలు..పోర్టులకు రైతుల నుంచి భూములను బలవంతంగా కేంద్రంలో పాలన సాగిస్తున్న బిజెపి ప్రభుత్వం.. రాష్ట్రంలో పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వం తీసుకుని కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా ఆ భూములను అప్పగిస్తున్నా రని వారికి సకల సౌకర్యాలను కల్పిస్తున్నారని ప్రభుత్వ నిధులను వారి కోసం వినియోగిస్తున్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ విమర్శించారు. మంగళవారం శ్రీకాకుళం జిల్లా మందస మండలం రాంపురం గ్రామంలో కార్గో వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. దేశంలో అత్యంత పొడవైన తీర ప్రాంతం అటవీ ప్రాంతాలు ఉన్నాయని, లక్షలాది ఎకరాలు ప్రభుత్వ భూములు,అమూల్యమైన వన సంపద ఉందన్నారు. సముద్ర తీరంలో, అటవీ ప్రాంతంలో, మైదాన ప్రాంతంలో ఉన్న భూములను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు, పారిశ్రామిక వేత్తలకు కట్టబెడుతుందని ప్రజల సంపదను వారికి ధారాధత్వం చేస్తుందని విమర్శించారు. అటవీ ప్రాంతాల నుంచి గిరిజనులను ఖాళీ చేసేందుకు వారిని నక్సలైట్లుగా ముద్ర వేసి రాజ్యం చంపుతోందని అన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో నక్సలైట్లను చంపుతున్నారని 2026 సంవత్సరం నాటికి దేశంలో మావోయిస్టులు లేకుండా చేస్తామని ప్రధాన మంత్రి మోడీ కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అంటున్నారని దీనిలో భాగంగా పోలీసులతో నక్సలైట్లను కాల్చి చంపుతున్నారని అన్నారు. ఎంత మందిని చంపిన సిద్ధాంతం సజీవంగా ఉంటుందని దేశంలో సమస్యలు ఉన్నంతవరకు నక్సలిజం ఆగదని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇబ్బందులు పాలు చేసే విధంగా పాలన సాగిస్తున్నారని నమ్మక ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు. దీనిలో భాగంగా పలాస నియోజకవర్గం ఉద్దానం ప్రాంతంలో కార్గో ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేపట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన అన్నారు. ఉద్దానం ప్రాంతాన్ని సర్వనాశనం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్పొరేట్ సంస్థలతో కుమ్మక్కై ఇటువంటి ఆలోచనకు పాల్పడుతున్నట్లు అర్థమవుతుందని అన్నారు. కార్గో ఎయిర్ పోర్ట్ నిర్మాణాన్ని ప్రజలు రైతాంగం తీవ్రంగా వ్యతిరేకించాలని ప్రజలు తిరుగుబాటు చేయాలని ఆయన పిలుపునిచ్చారు.అభివృద్ధి పేరుతో ప్రజలను రైతాంగాన్ని మోసం చేస్తున్న పాలకవర్గాల కుట్రను ఎదిరించడానికి సన్నద్ధంగా ఉండాలని వామపక్షాల నాయకులు కోరారు. కార్గో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు ప్రతిపాదనను నిర్మించే వరకు ఉద్యమం తీవ్రతరం చేయాలని కమ్యూనిస్టు సహకారం పూర్తిగా ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం పలు వామపక్షల నాయకులు మాట్లాడుతూ ప్రజల అవసరాలు తీర్చకుండా ప్రజావ్యతిరేక విధానాలు కూటమి ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. పాలకులకు వ్యతిరేకంగా ఐకమత్యంతో పోరాడాలని పిలుపునిచ్చారు. పలాస నియోజకవర్గంలోని ఉద్దానం ప్రాంతంలో ఉన్న ఫారెస్ట్ భూములు కొండలు ప్రభుత్వ భూములు కబ్జా చేసేందుకు సముద్ర తీరంలో ఉన్న ఖనిజాలను కొల్లగొట్టేందుకు కుట్ర జరుగుతుందని అన్నారు. చట్ట విరుద్ధంగా డ్రోన్స్ ద్వారా సర్వే లు టెస్టులు చేస్తున్నారని అన్నారు. 2013 భూ సేకరణ చట్టాన్ని చట్టబద్ధంగా అమలు చేయకుండా చట్ట వ్యతిరేకంగా రైతాంగం భూములను బలవంతంగా కార్గో ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి ప్రభుత్వం తీసుకునేందుకు కుట్ర జరుగుతుందని అన్నారు. దొంగదారుల్లో కార్పొరేట్ కంపెనీలకు పచ్చని ఉద్దానాన్ని కట్టబెట్టేందుకు ఉదానాన్ని నాశనం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. ఎయిర్ పోర్ట్ వల్ల ప్రజలకు ఒరిగేదేమీ లేదని రైతాంగం జీవనాధారం కోల్పోతారని అన్నారు. పర్యావరణానికి ప్రజలకు కార్గో ఏర్పోర్ట్ వల్ల నష్టం జరుగుతుందని అన్నారు కార్గో ఎయిర్పోర్ట్ కు వ్యతిరేకంగా మరిన్ని ఆందోళన కార్యక్రమాలు పోరాటాలు నిర్వహిస్తామని ప్రకటించారు. ఇక్కడ పోరాటాలు కొత్త కాదని పోరాటాలకు చరిత్ర ఉద్దానం ప్రాంతంలో ఉందని అన్నారు. రైతాంగం ప్రజల సంపదను కొల్లగొట్టడానికి కుట్ర జరుగుతుందని అన్నారు. కార్గో ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేయాలని వామపక్షాలు అండగా ఉంటాయని అన్నారు తాము ఈ పోరాటంలో భాగస్వామ్య ఉంటామని ప్రకటించారు. ఈ విషయంలో ఐక్య ఉద్యమాలు జరుగుతాయని అన్నారు. కార్పొరేట్లకు ఊడిగం చేసే విధంగా ఉద్దానం రైతాంగాన్ని ప్రజలను జీవనం లేకుండా చేసేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని అన్నారు. కవి, రచయిత, జర్నలిస్ట్ నల్లి ధర్మారావు గేయాలను ఆలపించారు. కార్గో ఎయిర్ పోర్ట్ కు వ్యతిరేకంగా నిర్వహించిన సభలో శ్రీకాకుళం జిల్లా సిపిఐ కార్యదర్శి చాపర వెంకటరమణ సిపిఐ నాయకులు చాపర సుందరలాల్ సిపిఎం జిల్లా కార్యదర్శి డి గోవింద్ వామపక్షాలు ప్రజాసంఘాల నాయకులు పోతనపల్లి అరుణ మద్దిల రామారావు తాండ్ర ప్రకాష్, కె రమేష్, సాలిన వీరస్వామి, వి.కుసుమ కోనారి మోహనరావు, తెప్పల అజయ్ కుమార్, కే. నీలకంఠం,వంకల మాధవరావు, కార్గో ఎయిర్ పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు కొమర వాసు, జోగి అప్పారావు, బత్తిని లక్ష్మణ్, సిహెచ్ గున్నయ్య స్థానిక సర్పంచ్ పి ధర్మారావు, దున్న హరికృష్ణ, లండ వెంకటరావు, కోదండరావ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ,సీనియర్ జర్నలిస్ట్ కవి రచయిత నల్లి ధర్మారావుకు సభా వేదికపై ఘనంగా సన్మానించి పుష్పగుచ్చాలను కార్గో వ్యతిరేక పోరాట కమిటీ

7కేజీల గంజాయి పట్టివేత : వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర. కొత్తూరు: కొత్తూరు మండలంలోని అంతరాష్ట్ర సరిహద్దు ప్రాంతం మాతల గ్రామం. వద్ద అక్రమంగా ఒడిస్సా రాష్ట్రంలోని గుణుపూర్ నుంచి చెన్నైకి గంజాయి తరలిస్తున్న. యత్నంలో కొత్తూరు పోలీసులు పట్టుకున్నారు తమిళ నాడు రాష్ట్రానికి చెందిన మహాలింగం సూర్యం అనే వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 7 కేజీల గంజాయిను స్వాదీనం చేసుకున్నారు .ఈ సందర్భం గా టెక్కలి డీఎస్పీ దాసరి లక్ష్మణ రావు పత్రికా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ముద్దాయి మహాలింగం సూర్యంను అదుపులోకి తీసుకొని కోర్టుకు హాజరుపరిచినట్లు తెలిపారు. అలాగే యువత చెడు అలవాట్లుకు దూరంగా ఉండాలని, లేక పోతే వీటి వలన పలు అనర్థాలు కలుగుతాయని, అలాగే ఎవరైనా అక్రమంగా గంజాయి, మాదక ద్రవ్యాలు తలిస్తున్నారని అనుమానం కలిగితే మాకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎంతో చాకచక్యంగా ముద్దాయిని పట్టుకున్న కొత్తూరు సీఐ చింతాడ ప్రసాద్, ఎస్సై అమీర్ అలి, మరి యు పోలీసు సిబ్బందికి అభినందనలు తెలిపారు.

అన్నదాతకు అండగా కూటమి-ఎమ్మెల్యే గోవిందరావు

విశాలాంధ్ర -హిరమండలం/పాతపట్నం: అన్నదాతకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని సంక్షోభంలోనూ సంక్షేమం అభివృద్ధే ధ్యేయంగాసీఎం చంద్రన్న పాలన కొన సాగుతోంద'ని పాతపట్నం నియోజక వర్గశా సనసభ్యులు మామిడి గోవిందరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం నిధులను మంజూరు చేయడంతో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో మంగళవారం రైతులు ట్రాక్టర్లతో విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. సుమారు 500 ట్రాక్టర్లతో పాతపట్నం లోని ఎమ్మెల్యే కార్యాలయం నుండి మార్కెట్ యార్డ్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. 'చంద్రన్నా.. సుఖీభవ' అంటూ హెూరెత్తించారు. ఎన్నికల హామీ నిలబెట్టుకుని అన్నదాత సుఖీభవ పథకం కింద తొలివిడతగా రూ.7వేలు చొప్పున జమ చేసిన సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ పాలనలో రైతులు అడుగుడునా దగా పడ్డారు. అన్నదాత సుఖీభవ పథకం అమలుతో రైతుల్లో పండుగ వాతావరణం నెలకొందని, ఈ నెల 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభి,స్తామ'ని తెలిపారు. కార్యక్రమంలో 5 మండలాల పిఎసిఎస్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, 5 మండలాలటీడీపీ అధ్యక్షులు, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

పెండింగ్ లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర-టెక్కలి: పెండింగ్లో ఉన్న మన మెమోరాండం సమస్యలపై చర్చించి వెంటనే పరిష్కరించాలని డిపో అధ్యక్షులు టిఆర్ మూర్తి డిమాండ్ చేశారు. నేషనల్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఏపీఎన్జీవో, ఏపీపీటీడీ మరియు ఎన్ఎంయు అసోసియేషన్ నాయకులతో డిపో ఎదురుగా మంగళ వారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేతన సవరణ అయిపోయినప్పటికీ రెండు సంవత్సరాల పూర్తయిన వెంటనే ఐఆర్ ప్రకటించాలిని, గవర్నర్ పేట టు డిపోకు చెందిన 4.15 ఎకరాల స్థలాన్ని సంస్థకు బదలాయిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవోను ఉపసంహరించుకోవాలిని, విశాఖ స్టీల్ ప్లాంట్ డిపో తరలించడం ఆపాలిని, సుమారు ఎనిమిది వేల ఖాళీలు డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా భర్తీ చేయాలని, గత నాలుగు సంవత్సరాలుగా ఆగిపోయిన ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలిని, గ్యారేజ్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలిని, మహిళ ఉద్యోగులకు ప్రభుత్వ జీవో ప్రకారం పిల్లల సంరక్షణ సెలవులు మంజూరు చేయాలిని, ఉద్యోగులకు ఆరోగ్య సెలవులకు పూర్తి జీతం చెల్లించాలిని.,ఈహెచ్ ఎస్ స్థానంలో పాత వైద్య విధానాన్ని పునరుద్ధరించాలిని, ఎలక్ట్రిక్ బస్సులను స్వయంగా ప్రభుత్వం ద్వారా లేదా సంస్థ ద్వారా కొనుగోలు గత ఆరు నెలల నుంచి పెండింగ్లో ఉన్న మన మెమోరాండంలోని సమస్యలపై చర్చించి వెంటనే పరిష్కరిం చాలని నినాదాలు చేస్తూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిపో సెక్రెటరీ పీవీకే రాజు, జీకే రావు, డిపో పబ్లిసిటీ సెక్రటరీ సూరిబాబు, గ్యారేజ్ అధ్యక్షులు కార్యదర్శులు ఎమ్మెస్ చలం, రమేష్, ప్రసాద్, అసోసియేషన్ సభ్యులు మరియు ఆన్ కాల్ డ్రైవర్లు పాల్గొన్నారు.

వంశధార జలాలు ఇచ్ఛాపురం వరకు పొడిగించేందుకు కృషి చేయాలి

సిపిఐ జాతీయ కార్యదర్శి డా.కె.నారాయణకు రైతులు వినతి

విశాలాంధ్ర-మందస: ఏళ్ళ తరబడి ఆదరణకు నోచుకోని వంశధార సాగు జలాలు ఇచ్ఛాపురం వరకు పొడిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావాలని వంశధార సాగు జలాల సాధన కమిటీ సభ్యులు కోరారు. ఈ మేరకు మంగళవారం కార్గో ఎయిర్ పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ పిలుపుమేరకు మందస రాంపురం పర్యటనకు వచ్చిన ఆయనకు హరిపురం మార్పు గ్రంథాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలాస నియోజకవర్గ నైసర్గికంగా ఉద్దానం (ఉద్యానవనాలు) మైదాన ప్రాంతం అన్ని పంటలకు అనుకూలమైన భూములు,గిరిజన ప్రాంతం పోడు భూములు, తోటలు, వరి ఇతర పంటలు పండే అవకాశం ఉన్న భూములున్నా సాగునీరు అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంలో కొబ్బరి, జీడీ మామిడి, అన్ని పంటలకు అనుకూల భూములు, బీల భూములున్నాయని ఈ రెండునియోజకవర్గాల్లో సరైన నీటి వసతి లేక ప్రతీయేటా కరువు కాటకాలతో చేసిన అప్పులు తీర్చలేక భూమలు వదలి రైతులు వలస జీవులుగా బ్రతుకులు సాగిస్తున్నారన్నారు. వంశధార సాగునీటి సాధన కమిటీకి సహాయ సహకారాలు అందించి. వంశధార సాధన గళం రాష్ట్ర ప్రభుత్వానికి వినిపించాలని నారాయ ణ ను కోరారు. దీనిపై సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ స్పందిస్తూ రైతాంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో వంశధార సాగునీటి సాధన కమిటీ. మార్పు ట్రస్ట్ అధ్యక్షులు మట్టకగేశ్వరరావు ,అధ్యక్షులు మార్పు మన్మథరావు, ఉపాధ్యక్షులు ధర్మార్పు వెంకట్రావు, కొర్ల హేమారావ్ చౌదరి, నల్ల హడ్డీ మాస్టర్ , బైరిశెట్టి గున్నయ్య, దుంపల వైకుంఠరావు, ఉగ్రిపిల్లి సోమనాదం, మామిడి కోదండరావ్, అన్నిపి సుధాకర్, దేవాడ నారాయణ, కొవ్వూరు దశరథి, వాయలపల్లి రమణ, కొర్నాన గంగాధర్ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు

IN THE HONOURABLE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION) AT KOTABOMMALI

O.S.27/2025

Between:
Devadi Suseela ... Plaintiff
And
Boddepalli Simhadri ... Defendant
To
Boddepalli Simhadri son of Late Thavudu . R/at Kobbarichetla peta village, Kasturipadu madhura, Jarjangi post , Kotabommali mandalam, Srikakulam district
... Defendant

కోర్టు సమను నోటీసు

పై నెంబర్ దావాలో మీరు ప్రతివాది అయి ఉన్నారు. మీపై పలు మార్లు కోర్టు సమన్లు జారీ చేసియున్నను మీరు రెస్పాండ్ కానందున, మీ ఇంటికి కోర్టు అమీను సమను అందించిన గాని మీరు కోర్టుకు హాజరు కానందున, కోర్టు వారు ఆర్డరు మూలముగా మీరు తేదీ 19-08-2025న ఉదయం 10-30 నిమిషము లకు స్వయముగా గాని, వకీలు ద్వార గాని పై కోర్టు వారి ఎదుట హాజరై, ఏ విధ మయిన ఆక్షేపనలు ఉన్న ఎడల తెలియచేయగలరు. లేని యెడల మీ పరోక్షమున పై దావా తీర్మానము చేసి పరోక్ష మున తీర్పు కాగలదని ఇందు మూల ముగా తెలియచేయడమైనది.

కోటబొమ్మాళి
తేదీ, 11-8-2025
(By order of the court)
నూక శ్రీరామమూర్తి,
Advocate, శ్రీకాకుళం.

రేఖా సంఖ్య నెం.49/2020 ఏ.తే.12.08.2025ది. మండల ప్రజా పరిషత్, కోటబొమ్మాళి

బహిరంగ వేలం ప్రకటన

రాజపత్రం క్రమ సంఖ్య: 15, తే: 14.02.2025ది

వేలం వేసే ఆఫీసర్ పేరు: కోటబొమ్మాళి మండల పరిషత్ అభివృద్ధి అధికారి లేక వారి అధికారం పొందిన ఆఫీసరు
వేలం జరుపు స్థలం: కోటబొమ్మాళి, మండల ప్రజా పరిషత్ కార్యాలయం.
సమయం/తేది: తే.18.08.2025ది. సోమవారం ఉదయం గం. 11.00లకు 2025-26 ఆర్థిక సంవత్సరం నందు తే 21.08.2025ది నుండి తే.31.03.2026 వరకు నారాయణవలస వారపు (గురువారం) సంత యొక్క సంతలో ఆశీసులు వసూలు చేసుకొనే హక్కులను బహిరంగ వేలం వేయుటకు పత్రికా ప్రకటన చేయడమైనది.

షెడ్యూలు

వ.స	వేలం వేయబడు స్థలం	హద్దులు	సర్వే నెం.	సుమారు విస్తీర్ణం	ధరావత్తు పైకం
1	నారాయణవలస గురువారం సంతలో 2025-26 ఆర్థిక సం.నకు ఆశీలు వసూలు చేసుకునే హక్కు	ఉ: సర్వే నెం. ద: సర్వే నెం. తూ: సర్వే నెం. ప: సర్వే నెం.	171-బి ఎ5-25 16-ఎ 321-1-03 173-274-111ఎ	6.32 ఎకరాలు	రూ.10,00,000 (పది లక్షలు)

షరతులు:-
1. నారాయణవలస సంత పాటదారులు షెడ్యూల్ ధర మొత్తం రూ.500/-లు మరియు డిపాజిట్లు మొత్తం రూ.10,00,000/-లు, యస్‌బిఐ, కోటబొమ్మాళిలో చెల్లుబాటు అయ్యే విధంగా మండల పరిషత్ సాధారణ నిధులకు చలానా ద్వారా గాని, మండల పరిషత్ అధికారి పేర బ్యాంకు డ్రాఫ్ట్ ద్వారా గాని చెల్లించవలెను.
2. హెచ్చుపాటదారులు ఖాయపరిచిన గుత్తమొత్తంలో సగభాగం తక్షణమే ఈ కార్యాలయంనకు చెల్లించి గుత్త హక్కును పొందవలయును. తదుపరి సగభాగమునకు కౌలుదారులు తన స్వంత చెక్కులను యం.పి.డి.ఒ. కోటబొమ్మాళి వారి పేరున సమర్పించవలసియుండును.
3. వేలంపాట జరిపిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి, కోటబొమ్మాళి వారిచే విధించబడిన యితర షరతులకు లోబడి పాటదారులు పాటలో పాల్గొనవలెను. మరియు పాటలో హెచ్చుపాటదారులు సదరు షరతులు అన్నింటిని ఒప్పుకున్నట్లు రో.300/-లు నాన్ జుడీషియల్ స్టాంపుపై అంగీకార పత్రం ఈ కార్యాలయమునకు సమర్పించవలసియుండును.
4. వేలంపాటలో పాల్గొన్న పాటదారులు రూ.8,00,000/-లకు మించిన విలువ కలిగిన రెవెన్యూ డిపార్ట్‌మెంట్ వారిచే జారీ కాబడిన ధృవపత్రముతో హాజరుకావాలసియుండును.
5. పాట ఖాయపరిచిన తదుపరి వేలంపాటదారులు తనకు రూ.8,00,000/-లకు మించిన విలువ కలిగిన రెవెన్యూ డిపార్ట్‌మెంట్ వారిచే జారీ కాబడిన ధృవపత్రములు కలిగిన ఇద్దరు పూచీదారులచే వ్రాత పూర్వకమైన హామీని కార్యాలయమునకు సమర్పించిన తదుపరి పాటదారుని పేరును ఖరారుపర్చబడును.

మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల ప్రజా పరిషత్, కోటబొమ్మాళి

పిల్ల కాలువలు మరమ్మతులు చేస్తున్న రైతులు

విశాలాంధ్ర-జలుమూరు: ఈ ఏడాది ఖరీఫ్‌కు అనుకూలమైన వర్షాలు లేక పోవడంతో సాగునీటి కోసం రైతులు కష్టాలు పడుతున్నారు మండల కేంద్రం సారవకోట ఊర చెరువు నుండి వందలాది ఎకరాలకు సాగునీరు గతంలో అందేదని నేడు కాలువ పూర్తిగా మూసిపోయి పిచ్చి మొక్కలతో నిండడంతో నీరు అందక రైతులు బాధపడ్డారు. మంగళవారం ఊర చెరువు నుండి ఊరు చెరువు నుండి దిగువకు వెళ్లే కాలువను పదిమంది రైతులు కలిసికట్టుగా మరమ్మతు లు చేపట్టారు. గతంలో చదువు దగ్గర నుండి కాలువ కొంత భాగం వరకు సిమెంట్ నిర్మాణాలు చేపట్టారని పూర్తిగా సిమెంటు నిర్మాణం చేవడితే రైతులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని పలు రైతులు కోరారు.

జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: మండలంలో పలు ప్రభుత్వ విద్యాలయాలలో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నందికొండ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కార్యాలయాలలో నులిపురుగుల నివారణకై డి.ఐ.ఓ. డాక్టర్ రామదాసు ఆధ్వర్యంలో అల్బందా జోలే మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాహితి ప్రియదర్శిని, డి.ఎమ్.ఓ. మోకాలింగం, సి.హెచ్.ఓ. మోహన రావు, ఎస్.జి.టి. వివేకా సుధా, మోహిని, అంగన్వాడీ కార్యకర్త, సహాయ కార్యకర్త స్థానిక ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

పట్టులోగాం హాస్టల్ విద్యార్థులు వెళ్లిపోవడానికి జిల్లా అధికారులే కారణం

ఆదివాసీ గిరిజన సంఘం ఆరోపణ

విశాలాంధ్ర-మందస: మండలం పట్టులోగాం గిరిజన సంక్షేమ హాస్టల్ లో జరిగిన పరిణామాలు పూర్తిగా జిల్లా అధికారుల వైఫల్యమేనని గిరిజన సంఘం జిల్లా నాయకులు సవర పాల్గుణ, సవర ధర్మారావులు ఆరోపించారు. మంగళవారం పట్టులోగాం గిరిజన సంక్షేమ హాస్టల్‌ను మంగళవారం గిరిజన సంఘం సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థులు పట్ల అను చితంగా ప్రవర్తించిన ముగ్గురు టీచర్లను ఈ హాస్టల్ నుండి బదిలీ చేయాలని కోరితే వారిని కాకుండా వేరే వారిని ఒకరిని బదిలీ చేయడం వల్ల, సమస్య పరిష్కారం కాదని భావించిన విద్యార్థులు హాస్టల్ నుండి ఖాళీ చేసి వెళ్ళిపోయారని, దీనికి పూర్తి భాద్యత జిల్లా అధికారులే వహించాలని డిమాండ్ చేశారు. హాస్టల్ సమస్యలు పట్ల పరిశీలనకు వచ్చిన డి డి అన్నదొర, ఏ టి డబ్ల్యూ ఓ మల్లికార్జునరావు, లు విద్యార్థుల భవిష్యత్‌తో ఆటలాడుకోవడం సరైంది కాదని అన్నారు. ఈ విషయం పై జిల్లా అధికారులు సరైన చర్యలు చేపట్టకపోతే అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని ఆందోళన చేపడతామని హెచ్చ రించారు. ఈ కార్యక్ర మంలో స్కూల్ కమిటీ చైర్మన్ సవర లక్ష్మీనారాయణ,గిరిజన సంఘం నాయకులు సవర నాగేశ్వరరావు, నర్సింగులు, యస్ బలరాం, యస్ జగన్, యస్ రవి, తదితరులు పాల్గొన్నారు.

దేశ భవిష్యత్తు యువతపైనే ఆధారపడి ఉంది

విశాలాంధ్ర-టెక్కలి: దేశ భవిష్యత్తు యువతపైనే ఆధారపడి ఉందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి గోవిందమ్మ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్, ఆర్ట్స్ ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ యువజన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువతపైనే ఆధారపడి ఉందని, వారు సక్రమమైన మార్గంలో నడవాలని సూచించారు. ఆదర్శ వంతమైన జీవన విధానం అలవర్చుకోవాలన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో నులిపురుగు నివారణ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, కౌన్సిలర్ పి. వెంకటరమణ, ఎం.మాధవరావు, ప్రోగ్రాం అధికారులు వాసు బాబు, గొల్ల, ల్యాక్‌పాల్, సచివాలయ నర్స్ లక్ష్మి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్ ఆర్ రంగనాథన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలోని స్థానిక శాఖా గ్రంథాలయంలో మంగళవారం గ్రంథాలయ పితామహుడు డా. ఎస్ ఆర్ రంగనాథన్ జయంతి వేడుకు ఘనంగా నిర్వహించారు. తొలిత ఆయ న చిత్రపటానికి గ్రంథాలయాధికారిణి బి.రూపవతి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రంగనాథన్ భారతదేశంలో తమిళనాడులోని షియాలీలో ఆగస్టు నెల 1892 లో జన్మించారన్నారు. లైబ్రరీసైన్స్ రంగంలో దూరదృష్టి గల మార్గదర్శకులు గ్రంథాలయ నిర్వహణ సమాచార సేవలను వేగంగా చదువులకు అందించడంలో ఆ సంస్థలను విప్లవ త్మాకంగా మార్చివేయడంలో పరిశోధన శాస్త్ర వేత్తగా నిలిచారని వివరించారు. గ్రంథాలయ శాస్త్రంలో ఐదు ప్రధాన సూత్రాలు కనుగొని, వాటిని విస్తృతంగా ప్రచారం చేసారు. అందువల్లనే ఆయన పుట్టినరోజు న గ్రంథపాలకుల దినోత్సవంగా చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ కోడింగ్ పై పోటీపరీక్షలు

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం చదువుతున్న అన్ని కోర్సుల విద్యార్థులకు ఆ కలశాలలోని నిర్వాహకులు బి రమేష్, బి రాజేష్, జి విజయ్ కుమార్ లు కం ప్యూ టర్ కోడింగ్‌కు సంబంధించినటు వంటి" కం పైల్ కాంక్యూర్ సి - ఛాలెంజ్."సాంకేతిక పరి జ్ఞానం, మరియు అభివృద్ధి పై మంగళ వారం పోటీపరీక్షలు నిర్వహించారు. ఈపరీక్షల్లో ప్రతి భా వంతులకు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ నాగేశ్వరరావు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ ఎస్ శ్రీనివాసరావు, డాక్టర్ వై రమేష్, టి చలపతిరావులు ఉన్నారు.

హర్ ఘర్ తిరంగా యాత్ర జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-టెక్కలి: భారత స్వాతంత్ర్యానికి 79 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా బుధవారం మధ్యాహ్నం టెక్కలిలో 3:00 గంటలకు హర్ ఘర్ తిరంగా యాత్ర అంబేద్కర్ జంక్షన్ నుండి ఇందిరా గాంధీ జంక్షన్ వరకు భారీ ఎత్తున నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బిజెపి మండల అధ్యక్షులు జర్జన రాంజీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యాత్రలో ప్రజలు, యువత, విద్యార్థులు వివిధ పార్టీ నాయకులు ప్రతి ఒక్కరు కూడా భాగ స్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

18 నా నారాయణవలస వారపు సంత వేలం పాట

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: మండలం నారాయణ వలస గురువారం సంత వేలం పాట ఈనెల 18న స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు ఎం.పీ.డీ.వో కుప్పిలి ఫణీంద్ర కుమార్ తెలిపారు. గత నెలలో మూడు పర్యాయాలు సంత వేలం పాటకు పిలుపు నిచ్చినప్పటికీ కోరం పూర్తి కాకపోవడంతో (పాటదారులు ఎవరూ రాకపోవడం), మండల పరిషత్ సిబ్బంది తోనే ఆశలు వసూలు కార్యక్ర మం నిర్వహిస్తూ వస్తున్నారు. అయితే మళ్లీ తాజాగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 18న సొంత వేలంపాట వేయి నున్నట్లు ఆయన ప్రకటించారు. ఇందుకోసం మండలంలో ఆసక్తి గల వారు ప్రభుత్వం నిబంధనలు లోబడి 18వ తేదీ ఉదయం 11 గంటలకు దానికి మండల పరిషత్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన వేలంపాట కార్యక్రమానికి హాజరు కావలసిందిగా ఆయన కోరారు.

ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి

విశాలాంధ్ర-కవిటి: విద్యార్థుల ద్వారానే జాతీయ సమైక్యత భావం, సోదర భావం పెరుగుతుందని ప్రతీ ఇంటికి జాతీయ జెండా ఎగిరే విధంగా కృషి చేయాలని ప్రిన్సిపాల్ కె.సింహా చలం అన్నారు. ఈ మేరకు మంగళవారం కవిటి జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో కవిటిలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వీధులలో భారత్ మా తాకీ జై, స్వంతత్ర్య భారతదే శం వర్ధిల్లాలి, జాతీయ సమైక్యత వర్ధిల్లాలి, వందేమాతరం అంటూ నినాదాలు చేస్తూ ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి అంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో జె. పాపారావు,అధ్యాపకులు జి. విష్ణుమూర్తి, పి. హరి, కె. ఉగాది నాయుడు, డి. అనసూయ, బి. శ్రీనుబాబు, కె.కరుణశ్రీ, డి.రమేష్, బి అంజన, జనార్ధన రావు పాల్గొన్నారు.

చింతామణి ఆలయంలో కుంకుమ పూజలు

విశాలాంధ్ర-కవిటి: హైదరాబాద్‌కు చెందిన శ్రీ చింతామణి ట్రస్ట్ వ్యవస్థా పకులు ఇందిరాదేవి, మణికు మార్ ఆధ్వర్యంలో మంగళవారం అమ్మవా రికి కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమి టీ, గ్రామ స్తులు, పెద్దలు ఆధ్వర్యంలో ఆలయ పూజారులను ఘనంగా సత్కరిం చారు. అనంతరం భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు

ఇదేం కుక్కల గోల బాబోయ్...

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: మేజర్ పంచాయితీ కేంద్రమైన కోటబొమ్మాళి పురవీధుల్లో ఊర కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. ఒక్కసారిగా గుంపులు గుంపులుగా వెళుతుండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా పిల్లలు వృద్ధులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు ఏ గుంపు ఎవరి మీద దాడి చేస్తుందో అన్న భయ భ్రాంతులకు గురవుతున్నారు. గత కొంతకాలంగా కొత్తపేట నుంచి కోటబొమ్మాళి వరకు మెయిన్ రోడ్డులో గుంపులు గుంపులుగా యుద్ధానికి బయలుదేరినట్టు వెళ్తుంటాయి. ఎన్నిసార్లు పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకపోతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఊర కుక్కలను నిర్మూలించే కార్యక్రమం చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వేల్పూరాయిలో పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర-రణస్థలం: మండలంలో వేల్పూరాయి గ్రామం లో వ్యవసాయ శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రణస్థలం డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు రైతులుతో క్షేత్ర స్థాయిలో వరి నారుమడులను పరిశీలించారు. వరి నారుమడిలో పొడ తెగులు గమనించి, నివారణకు హెక్సాకోనాజోల్ 2ఎంఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయవలసిందిగా రైతులు కి సూచించారు. అన్నదాత సుఖీభవ పథకంలో అర్హత కలిగిన డబ్బులు రాని రైతులు ఎన్‌పీసీఐ లింక్ చేసుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి విజయ్ భాస్కర్ తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో రైతులు, ఏఈవో, వీఏఏ లు పాల్గొన్నారు.

సంఘ సేవకుడు 'గుడ్ల' కు జాతీయ పురస్కారం

విశాలాంధ్ర-ఆమదాలవలస: స్వచ్ఛంద సంఘ సేవకుడు డాక్టర్ లైన్ గుడ్ల అప్ప ల నరసింహులు (బాబు) ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ పురస్కారం 2025 అందుకున్నారు. శ్రీ ఫౌండేషన్ ఏడవ వార్షికోత్సవం సందర్భంగా విశాఖపట్నం పబ్లిక్ లైబ్రరీ హాల్ వేదికగా ఆయన చేసిన సేవలను గుర్తించి మంగళవారం జాతీయ పురస్కారాన్ని అందిం చారు. ముఖ్యఅతిథిగా ఢిల్లీ నుండి విచ్చేసిన నెల్లి గురుదేవ్ జి, ప్రముఖ సీఈవో విశిష్ట అతిథి శివ శంకర్, అమెరికా నుండి వచ్చిన మరో అతిథి కొమ్మన తాతారావు లు బాబుకు జాతీయ పురస్కారాన్ని అందించి సత్కరించారు. కరోనా కష్ట కాలం నుంచి ఆసరార్థులకు అన్న ఆలోచనతో ఉచిత అన్నదానం కార్యక్రమాన్ని నిర్వ హించారు కరోనా సమయం అయిన తరువాత మరి కొంత మంది సహకారంతో 555 రోజులు పాటు ప్రతి రోజు 35 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. సేవ చేయాలన్న గుణం ఉంటే శ్రీ ఫౌండే షన్ చైర్మన్ శ్రీరామ్ తో నడవాలని ఇచ్చిన పిలువు మేరకు అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. అంతే కాకుండా మరికొన్ని స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లోనూ లైన్స్ క్లబ్ లోను ఈయన సేవలు అందిస్తున్నారు. ఆగస్టు 2025. శ్రీ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వ ర్యంలో విశాఖపట్నం పబ్లి క్ లైబ్రరీ హాల్ నందు 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ఉత్సవ సభ కు సభకు హాజరైన పలువురు అతిథులు మాట్లాడుతూ శ్రీ ఫౌండేషన్ ఉద్దేశం మాకు నచ్చి వారితో మేము జర్నీ చేస్తున్నామన్నారు. సమాజంలో మనకు ఉన్న దాంట్లో కొంత అన్న అవసరార్థులకు ఉపయో గించడంలో ఉన్న సంతృప్తి మరి ఎందులోనూ ఉండదని అందుకు శ్రీ ఫౌండేషన్ ప్రధాన వేదిక అంటూ కొనియాడారు. తొలుత శ్రీ ఫౌండేషన్ చైర్మన్ బగాది శ్రీరామమూర్తి గడచిన ఏడాది జాతీయంగా తమ సభ్యుల ద్వారా తాము చేసిన సేవా కార్యక్రమాలను వివరించారు. అలాగే ఆమదాలవలస నుంచి ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ లైన్ గుడ్లబాబు కు జాతీ య పురస్కారాన్ని అందించి సత్కరించారు. ఈయనకు అవార్డు అంతట పట్ల పట్టణంలోని పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

సెప్టెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: జిల్లాలో పెండింగ్ కేసులను తగ్గించేందుకు రాబోయే నెల సెప్టెంబర్ 13న జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించనున్నట్టు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జూనైద్ అహ్మద్ మౌలానా తెలిపారు. ఈ మేరకు మంగళవారం జిల్లా పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. స్థానిక జిల్లా కోర్టు ప్రాంగణంలో జరిగే ఈ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. రాజీ పద్ధతి ద్వారానే ఇరు పక్షాలు గెలుస్తాయని, భవిష్యత్తులో సౌహార్ద సంబంధాలు కొనసాగుతాయని చెప్పారు. మోటారు వాహన ప్రమాదాల కేసుల్లో బీమా సంస్థలు త్వరితగతిన న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు జిల్లా జడ్జి పి.భాస్కరరావు, మూడవ అదనపు జిల్లా జడ్జి సి.హెచ్.వివేక్ ఆనంద్ శ్రీనివాస్, నాలుగవ అదనపు జిల్లా జడ్జి ఎస్.ఎల్.ఫణికుమార్, కార్యదర్శి కె.హరిబాబు, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం.శ్రీధర్, అదనపు ఎస్పి పి.శ్రీనివాసరావు, డీఎస్పీ వి.వెంకటప్పరావు, పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా లైబ్రేరియన్ డే

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: నగరంలోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో మంగళవారం జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవం మంగళవారం నిర్వహించారు. గ్రంథాలయ పితామహుడు ఎస్ ఆర్ రంగనాథన్ జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన, రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ప్రిన్సిపల్ ఎన్ వి వేణుగోపాల్ మాట్లాడుతూ జ్ఞాన సంపాదనకు గ్రంథాలయాలు ఉత్తమ సాధనాలన్నారు. గ్రంథాలయాలకు చక్కటి రూపాలను దిద్దే గ్రంథాలయ పితామహుడుగా పేరుగాంచిన రంగనాథన్ జన్మదినాన్ని జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవం గా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. లైబ్రేరియన్ పి కృష్ణారావు మాట్లాడుతూ గ్రంథాలయ నిర్వహణ పుస్తక పఠనం ఆవశ్యకత అంశాలు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జిజివి సుబ్రహ్మణ్యం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నులిపురుగులు నివారణతో ఆరోగ్యం

విశాలాంధ్ర-కవిటి: చిన్నారుల పొట్టలో నులిపురుగుల నివారణతో ఆరోగ్యవంతంగా ఉంటారని మాణిక్యపురం పీహెచ్సి వైద్యులు ధనలక్ష్మి, భాస్కరరావు అన్నారు. ఈ మేరకు మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పలు పాఠశాలల్లో విద్యార్థులకు నులిపురుగుల మాత్రలను వేయించారు. అలాగే మండలంలో అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు వేయించడం జరిగింది. మండలంలోని మాణిక్యపురం పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగల మాత్రలు విద్యార్థులకు వేశారు. ఈ కార్యక్రమంలో ఈవో వేణు, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పి వై జి పుట్టుగలో... మండలంలో గల పి వై జి పుట్టుగ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు నులిపురుగుల మాత్రలను వేయించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం దేవదాస్ నులిపురుగుల మాత్రల వాడకంపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని మీన, ఆశ కార్యకర్త జయ పాల్గొన్నారు.

మండల వైస్ ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

విశాలాంధ్ర సంతబొమ్మాళి సంతబొమ్మాళి మండలం వైస్ ఎంపీపీ సూరాడ భీమారావు కుటుంబాన్ని జిల్లా మత్స్యకార సంఘం నాయకుడు కోడ తాతారావు పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీకి చెందిన ఈయన మృతి చెందడంతో పార్టీకి తీరని లోటని అన్నారు. మత్స్యకార కుటుంబంలో తెలుగుదేశం పార్టీలో ఇటువంటి పదవి లభించడం అరుదని అన్నారు. ఆయన మృతి చెందడం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. ఆయనతోపాటు మత్యకార సంఘం నాయకులు సూరాడ ధనరాజు, పుక్కళ్ళ శ్రీనివాసరావు, సూరాడ రాయుడు, చొక్కరి కృష్ణారావు, రట్టి పెరుమాలు, గంట ఈశ్వరరావు, తై. గురుభక్తులు, చొక్కరి నరసింహులు, కొవిరి వీరభక్తులు, చొక్కర మల్లేష్ మత్స్యకార నాయకులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-వలాస: ఏపిఎస్ ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరిం చాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్ఎంయు) పలాస అధ్యక్ష, కార్యదర్శులు హెచ్ ఆర్ మూర్తి, ఏవి రావులు డిమాండ్ చేశారు. మంగళవారం పలాస ఆర్టీసీ డిపో ఆవరణలో జోన్ సెక్రటరీ పిసకానవాలీ అధ్వర్వంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే పిఆర్సి కమీషన్ ఏర్పాటు చేయాలని, వేతన సవరణ పూర్తయినందున ఐ.ఆర్ ప్రకటించాలని, గవర్నర్ పేట.2 డిపోకు చెందిన 4.15 ఎకరాలు స్థలం లూలుకు సంస్థకు బదలాయించిన జిఓను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ తరలింపు ఆపాలని, పెండింగ్ లో ఉన్న డిఎలను తక్షణమే చెల్లించాలని, రిటైర్ అయిన ఉద్యోగులకు గ్రాట్యూటీ, టెర్మినల్ ఎస్ క్యాష్మెంట్ చెల్లింపులు తక్షణమే చెల్లించాని డిమాండ్ చేశారు. 8వేల ఖాళీలను డైరెక్టు రిక్రూమెంట్ ద్వారా భర్తీ చేయాలని ప్రోమోషన్స్ వెంటనే ఇవ్వాలని, మహిళా ఉద్యోగులకు ప్రభుత్వ జిఓ ప్రకారం పిల్లల సంరక్షణ సెలవు మంజూరు చేయాలని కోరారు. అనారోగ్య సెలవుకు పూర్తి జీతం చెల్లించాలని, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సంస్థ పరంగా వేతనాలు చెల్లించాలన్నారు. పారదర్శకంగా బదిలీల పక్రియ అమలు చేయాలని, ఆఫీన్ సిబ్బందికి దీర్గకాలిక సమస్యలు పరిష్కరించాలని, రిటైర్ అయిన ఉద్యోగుల దంవతులకు సూపర్ లగ్జరీ బస్సులో ప్రయాణానికి అనుమతించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి సంఘీభావంగా ఎపి ఎన్జీవోల సంఘ అధ్యక్షులు బోనెల గోపాల్, కార్యదర్శి బి.ఉ పేంద్రరావు, అసోషియేట్ ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్, ఆర్టీసీ సంఘ నాయకులు ఎన్ఆ.పారావు, డి.శ్రీనివాసరావు, ఎల్ఎఎల్ ఆచారి, ఎన్.పార్వతీశం, వి ఎన్ రావు , గ్యారేజి కార్మికులు పున్నయ్య డిఎల్. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు ప్రసూతి సెలవులు మంజూరు

.విశాలాంధ్ర కొత్తూరు ఆశా వర్కర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం మూడు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంది. ఇందుకు సంబంధించిన ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ప్రసూతి సెలవులు: మొదటి రెండు ప్రసవాల కోసం 180 రోజులు (6 నెలలు) పూర్తి జీతంతో ప్రసూతి సెలవులు ఇస్తారు.. వయస్సు పరిమితి పెంపు. ఆశా వర్క ర్‌గా పనిచేయడానికి గరిష్ట వయసు 62 సంవత్సరాలుగా నిర్ణయించారు. గ్రాచ్యుటీ (సేవా విరమణ చెల్లింపు)సంవత్సరానికి నెలవారీ గౌరవ వేతనం 50% అంటే 5,000 రూ.లు చెల్లిస్తారు. గరిష్టంగా మొత్తం 1,50,000. రూ లు వరకు ఇస్తారు.ఇది రిటైర్మెంట్ తరువాత ఆర్థిక భద్రత అందిం చడమే ప్రభుత్వ లక్ష్యం. గా జీవో లో పేర్కొన్నారు

అవగాహనతోనే హెచ్ఐవి నుంచి విముక్తి

విశాలాంధ్ర-వలాస: ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారానే సమాజంలో హెచ్ఐవి నుంచి విముక్తి కల్పించగలమని గెస్ట్ టిఐ ప్రోజెక్టు మేనేజర్ నిరంజనరావు అన్నారు. మంగళవారం నేషనల్ యూత్ డే సందర్భంగా ఎపిఎస్ఎసిఎస్ ప్రోజెక్టు డైరెక్టర్ అదేశాలు మేరకు టిఐ ఎన్జిఓ ద్వారా పలాస గెస్ట్ స్వచ్ఛంద సంస్థ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మార్గదర్శకాలు మేరకు పలాస ఎస్ బి ఎస్ వై ఎం డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజనరావు మాట్లాడుతూ మనిషి, నిగ్రహం, నియమ నిష్టలు, క్రమశిక్షణ కలిగి ఉంటే ఏదైనా సాదించవచ్చని అన్నారు. విద్యార్థి దశలో చాలా అక్రమిత్తంగా ఉండాలని, అప్పుడే సరైన లక్ష్యాలు కోసం తపించగలమన్నారు. చెబువ్వసనాలకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ముఖ్యంగా స్త్రీలతో జాగ్రత్తగా మెలగాలని, వారిని గౌరవించి వారికి పవిత్రంగా చూడాలన్నారు. అపరిచిత లైంగిక సంభోగం కొంప లు ముంచి అయిమ్మని తగ్గిస్తుందని, తద్వారా సమాజంలో వివక్షతకు గురికావాల్సి వస్తుందన్నారు. అనంతరం పోస్టర్ అవిష్కరించారు. ఈకార్యక్రమంలో కళాశాలప్రిన్సిపాల్ ప్రవీణ,అధ్యాపకులు పాల్గొన్నారు.

నియోజకవర్గ స్థాయి సిక్కోలు వజ్రోత్సవ పోటీలు

విశాలాంధ్ర-వలాస: శ్రీకాకుళం జిల్లా వజ్రోత్సవాలను పురస్కరించుకుని పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నియోజకవర్గ స్థాయిలో పోటీల నిర్వహణ మంగళవారం జరిగింది. నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలలకు చెందిన పలువురు విద్యార్థులు వ్యాసరచన, వకృత్వ, చిత్రలేఖనం పోటీలకు హాజరయ్యారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విజేతలు ఈనెల 14న శ్రీకాకుళంలో జరగనున్న జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనున్నారని కళాశాల ప్రిన్సిపాల్ కుప్పిలి నరసింహామూర్తి తెలిపారు. జిల్లా కలెక్టర్ మరియు బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ వారి ఆదేశాలతో ఈ పోటీల నిర్వహణ జరిగిందని ప్రిన్సిపల్ వివరించారు.

వ్యాధిగ్రస్తునికి సీమన్ సంఘం ఆర్ధిక సహాయం

విశాలాంధ్ర సంతబొమ్మాళి. సంతబొమ్మాళి మండలం చొక్కరివానిపేట గ్రామానికి చెందిన కోడ రాజు గత కొంతకాలం నుంచి అనారో గ్యానికి గురయ్యారు. దీంతో స్థానిక సీమ న్ అసోసియేషన్ నాయకులు అంబటి త్రినాథ రావు, గోవింద మాధవరావు, చొక్కర లోకేష్ లు ఇచ్చిన 5000 రూపాయలను, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుడు చొక్కరి కృష్ణారా వు ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు సూరాడ రాయుడు, స్థానికులు చక్కరి గణపతిరావు, జోగి పాపారావు, చొక్కరి ఈశ్వరరావు, మత్స్యకారులు ఉన్నారు.

మహిళల భద్రతపై మరింత శ్రద్ధ

విశాలాంధ్ర-సోంపేట: మహిళల భద్రతపై ప్రభుత్వం మరింత శ్రద్ధ వహిస్తుందని సోంపేట సీఐ డి.మంగరాజు తెలిపారు. పట్టణంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో మంగళవారం బాలికలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు, బాలికలు ఎటువంటి ఆపదలో ఉన్నా తక్షణమే పోలీసులకు సమాచారం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక యాప్‌ను రూపొందించిందని పేర్కొన్నారు. చేతిలో ఉన్న మొబైల్ సహాయంతో నారీశక్తి యాప్‌ను డౌన్ లోడ్ చేసుకుని తద్వారా పోలీసులకు సమాచారం సులభంగా అందించి సహాయం పొందవచ్చని సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్సై లోవరాజు, పాఠశాలయాజమాన్యం పాల్గొన్నారు.

డీజేలతో అనర్థాలు... దయతో ఆలోచించండి

విశాలాంధ్ర-సోంపేట: పట్టణాలు, పల్లెలు తేడా లేకుండా వివిధ శుభకార్యాలలో ఉపయోగిస్తున్న డీజే సౌండింగ్ వలన ప్రజలకు అనేక అనర్థాలు ఏర్పడుతున్నాయని దయచేసి సౌండింగ్ అండ్ లైటింగ్ యూనియన్ సభ్యులు సమస్యను అర్థం చేసుకోవాలని కొర్లాం గ్రామానికి చెందిన జాగృతి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు రాంబుడ్డి గణపతి కోరారు. రానున్న వినాయకచవితి ఉత్సవాలకు సంబంధించి డీజే సౌండింగ్ వినియోగంపై సోంపేట, ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి, మందస మండలాల సౌండింగ్ అండ్ లైటింగ్స్ సంఘాల ప్రతినిధులు మంగళవారం రాంబుడ్డి గణపతిని కలిసి విన్నవించారు. అలాగే హృద్రోగులు కూడాడీజే వైబ్రేషన్ వలన తీవ్ర ఇబ్బందులకు గురై ప్రాణాలు విడిచిన పరిస్థితులు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. దీని వలన ఆనందంతో పాటు ప్రజలకు ఆరోగ్యం కూడా స్థిరంగా ఉంటుందని పేర్కొన్నారు.

విశ్రాంత పోలీసు ఉద్యోగుల కుటుంబాలకు అండగా ఉంటాం

జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: విశ్రాంత పోలీసు కుటుంబాలకు అండగా ఉంటాం మని, రిటైర్మెంట్, డెత్ బెనిఫిట్స్ సకాలంలో అందేలా సత్వర చర్యలు చేపట్టి పోలీసు సిబ్బంది సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తామని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి పేర్కొన్నారు. పోలీసు ఉద్యోగ విరమణ, ఉద్యోగస్తులు సర్వీసులో ఉంటూ మృతి చెందిన పోలీసు,హెరామ్ గార్డు ఉద్యోగుల కుటుంబ సభ్యులు సమస్యలు తెలుసుకుని పరిష్కార మార్గాలపై జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి అధ్యక్షతన మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో సమీక్షించారు. 2025-పోలీసు అమర వీరుల వారోత్సవాలు, పోలీసు సిబ్బంది సంక్షేమంలో భాగంగా రాష్ట్ర డీజీపీ ఉత్తర్వులు మేరకు శ్రీకాకుళం జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వహించి, ఉద్యోగ విరమణ పొందిన పోలీసు ఉద్యోగులు, సర్వీసులో ఉంటూ మరణించిన పోలీసు ఉద్యోగుల కుటుంబ సభ్యులు మరియు హెరాంగార్డు కుటుంబసభ్యులతో జిల్లా ఎస్పీ సమావేశమై,వారి వ్యక్తిగత సమస్యలు,శాఖ పరమైన అంశాలు,రావల్సిన బకాయిలు,ఇతరత్రా ప్రయోజనాలు గురించి సమీక్షించారు.ఈ క్రమంలో పోలీసు కుటుంబాలు శాఖ పరమైన రావలసిని భద్రత, జీపిఎఫ్,ఎపిజిఎల్ఐ, విజో, కార్పస్ ఫండ్,అడిషినల్ కార్పస్ ఫండ్,గ్రూఫ్ ఇన్సూరెన్స్ స్కీమ్,లీవ్ ఎన్ క్యాష్ మెంట్ నగదు వంటి ప్రభుత్వం నుండి రావాల్సిన ప్రయోజనాలు తోపాటు, కారుణ్య నియామకాలు, వ్యక్తిగతమైన సమస్యలు ఎస్పీ వారికి తెలుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాధిత పోలీసు కుటుంబాలకు రావాల్సిన బెనిఫిట్స్ పై సకాలంలో అందేలా ఉత్తరప్రత్యుత్తరాలు జరపాలన్నారు.పొందవలసిన బెడిఫిట్స్ గురించి సరియైన ధృవీకరణ పత్రాలు పోలీసు కార్యాలయంలో అందజేయాలని సూచించారు.ఉద్యోగ విరమణ చేసిన పోలీసు ఉద్యోగులు,మరణించిన పోలీసు ఉద్యోగుల కుటుంబ సభ్యులు వ్యక్తిగతమైన,శాఖా పరమైనకు ఏ అవసరమున్నా తమను నేరుగా సంప్రదించ వచ్చునని, సమస్యలు ఉంటే 6309990800 తన స్వీయ ఫోన్ నెంబరుకు తెలపాలని,ఎల్లవేళలా వారికి అండగా ఉంటామని భరోసాను కల్పించారు. ఉద్యోగ విరమణ పొందిన, మరణించిన పోలీసు కుటుంబాలతో ప్రతి ఒకొక్కరితో జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా మాట్లాడి వారికి ప్రభుత్వం,చీఫ్ ఆఫీస్ నుండి ఇప్పటివరకు పొందిన ప్రయోజనాలు,ఇంకా రావలసిని పెండిగ్ బకాయలు,ప్రయోజనాలు పై అడిగి తెలుసుకున్నారు. వాటిని త్వరితగతిన వారి కుటుంబ సభ్యులకు అందే విధంగా చర్యలు చేపట్టాలని, కార్యాలయ ఉద్యోగులను జిల్లా ఎస్పీ ఆదేశించారు.విధి నిర్వహణలో మరణించిన పోలీసు కుటుంబాలకు పెండింగులో ఉన్న కారుణ్య నియామకాలు గురించి ఆరా తీసి పెండింగులో ఉన్న కారుణ్య నియామాకాలు ప్రస్తుతం ఏ స్థితిలో ఉన్నది, ఏ కారణంగా పెండింగులో ఉన్నది అని కార్యాలయ ఉద్యోగులను అడిగి తెలుసుకుని ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా అన్ని బెనిఫిట్స్ ఉత్తరప్రత్యుత్తరాలు జరపాలని పలు అంశాలు దిశ నిర్దేశాలు చేశారు.కొంత మంది పోలీసు కుటుంబాలకు పెండింగులో ఉన్న పెన్షనులు, జిఫిఎఫ్, గ్రూఫ్ ఇన్సూరెన్స్, ఎన్క్యాష్ మెంట్ లీవ్, ఫించను మరియు కారుణ్య నియామకాలు పొందవలసి ఉన్నాయని,వాటిని సకాలంలో పరిష్కరించి, మంజూరయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ భరోసాను కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె.వి.రమణ, పరిపాలన అధికారి సి హెచ్ గోపినాథ్, ఎఆర్ డిఎస్పీ ఎల్ శేషాద్రి, ఆర్ఐలు కె.వి.నర్సింగరావు, శంకర్ ప్రసాద్,సహాయ పరిపాలన అధికారిణి పి .శ్రీకాంత్,పోలీసు అసోసియేషను అధ్యక్షుడు కృష్ణంనాయుడు,ట్రెజరర్ భుజంగరావు, మరణించిన పోలీసు ఉద్యోగుల కుటుంబ సభ్యులు, ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైకాపా నాయకుడిపై కాదు.. బీసీలపై దాడి

- ఎమ్మెల్సీ నర్తు రామారావు

విశాలాంధ్ర-కవిటి: ఉపఎన్నికల్లో ఓటమి భయంతోనే కూటమి నాయకులు భౌతిక దాడులకు పాల్పడుతున్నారని, ఇది వైకాపా నాయకు లపై దాడి కాదని, బీసీ జాతి పై దాడి అని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన తన క్యాంపు కార్యాలయం కొత్తపుట్టుగలో విలేకరుల సమావేశం నిర్వహించారు. యాదవ సామాజిక వర్గ శాసనమండలి సభ్యుడు రమేష్ యాదవ్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వెనుక బడిన కులాల కు చెందిన ప్రజాప్రతినిధులపై టీడీపీ గూండాలు ప్రతీ చోట దాడులకు పాల్పడుతున్నారని, ఇలాంటి దాడులు పిరికిపంద చర్యలని విమర్శించారు. జడ్పీ ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొని కారులో ప్రయాణిస్తుండగా బుధవారం రాత్రి కూటమి నాయకులు ఓటమి భయంతో నల్లగొండుపల్లి గ్రామ 'సమీపంలో కారును అడ్డగించి వాహనాన్ని ధ్వంసం చేసి, ఆయనపై చేసిన దాడి సభ్య సమాజం తల దించుకుంటుందని అన్నారు.పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి లకు ఉప ఎన్నిక నేపథ్యంలో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారంలో పాల్గొన్న శాసనమండలి సభ్యుడు రమేష్ యాదవ్ పై కూటమి నాయకులు చేసిన దాడులను పిరికిపంద చర్యగా పేర్కొన్నారు. ఇది బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకుల పై జరిగిన దాడి అని, దీనిని జాతి యావత్తు ఖండిస్తుందని తెలిపారు. అధికారంలో ఉండి ఓటమి చెందుతున్నారనే ఆవేదనతో ఈ విధ మైనటువంటి భౌతిక దాడులకు పాల్ప డ్డారని, కూటమి అధి కారంలోకి వచ్చిన ప్పటి నుంచి ప్రతి పక్ష నాయ కులను టార్గెట్ చేస్తూ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ రెండు ఉప ఎన్నికలలో వైసిపి విజయకేతనాన్ని ఎగరవేసి తెలుగుదేశం పతనానికి నాంది పలుకుతుందని జోస్యం చెప్పారు. కూటమికి ఓటమి భయం పట్టుకుందనీ, అందుకే పులివెందుల జెడ్పిటిసి ఉప ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో కాకుండా, అరాచక పద్ధతిలో గెలిపించాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. మీరు ఎన్ని రకాలుగా హింసిం చిన, మరిన్ని భౌతిక దాడులకు పాల్పడినా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏమాత్రం భయపడరని, ఇంకా మిమ్మల్ని భయపెడుతూ ఉంటా రని అన్నారు. పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నియోజకవర్గంలో ఆందోళనలో చేసి ఆధిపత్యం చెలాయించాలని ప్రయత్నిస్తున్నారని, కడప జిల్లా ప్రజలు ఈ అంశాలను పరిశీలిస్తున్నారని, ఈ నెల 12వ తేదీన కూటమి ప్రభుత్వం చేపట్టిన దాడులకు తగిన రీతిలో జవా బు చెబుతారని అన్నారు. రమేష్ యాదవ్ పై దాడికి పాల్పడిన వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

15 నుండి ఉచిత బస్సు : డిసిసిబి ఛైర్మన్ శివ్వాలసూర్యం

విశాలాంధ్ర-ఆమదాలవలస: మహిళలందరికీ స్వయం శక్తి కల్పించడమే టిడిపి లక్ష్యమని వారి ఆర్థిక స్వావలంబన దిశగా నడిపించేం దుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని డిసిసిబి ఛైర్మన్ శివ్వాల సూర్యం అన్నారు. మంగళవారం టిడిపి కార్యాలయంలో జరిగి న విలే కరుల సమావేశంలో మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక భరోసా కల్పించాలన్న ఉద్దేశం టిడిపి తోనే మొదలైంది అన్నారు. అలాగే ఎన్నికల ముందు కూటమి నాయకు లు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నా మని అందులో భాగంగా మహిళా శక్తి కార్యక్రమాన్ని ఆగస్టు 15వ తేదీన మహిళలందరికీ జిల్లాలోనే కా కుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణం చేసేందుకు ప్రభు త్వం ఐదు ప్రత్యేక సర్వీసు బస్సులను ఏర్పాటు చేసిం దన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం ద్వారా ప్రభుత్వానికి 1900 కోట్ల రూపాయలు ఏటా నష్టం వస్తుందని వివరించారు. ప్రభుత్వం హామీ ఇచ్చి న సూపర్ సిక్స్ పథకాల్లో ఒక్కొక్కటిగా అమలు జరు గుతున్నాయని మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ తమ్మి నేని గీత సాగర్ అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథం లో నడిపిస్తున్న చంద్రబాబు నాయుడు మహిళల పట్ల ప్రత్యేక శ్రద్ధతో వారి ఆర్థిక స్వావలంబనకు కృషి చేస్తు న్నారని వివరించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి మహిళలకు స్వావలంబన దిశగా నడిపించ డంలో డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి వారికి ఆర్థిక భరోసా కల్పించారని పిఎసిఎస్ అధ్యక్షులు శిమ్మ మాధవి, పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు బోయిన సునీత అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్పటికీ అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా నడిపిస్తు న్నారని పట్టణ పార్టీ అధ్యక్షులు సంపద రావు మురళీ ధర్ రావు అన్నారు. కార్యక్రమంలో తోట రాములు, గురయ్యా, లు మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకంలో మహి ళలందరికీ ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు అభినందనలు తెలిపారు. ప్రతి పథకాన్ని నియోజ కవర్గంలో అమలు జరిగేలా చర్యలు తీసుకుంటున్న ఎమ్మెల్యే పియుసి ఛైర్మన్ కూన రవికుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయ కులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ విజయవంతం

విశాలాంధ్ర-పోలాకి: ఆరోగ్యవంతమైన జీవన సరళికి నులిపురుగుల నివారణ ఎంతగానో దోహదపడుతుందని అందుకోసం ప్రతి ఒక్కరు ఆల్బెండజోల్ మాత్రలు ఆరు నెలలకు ఒకసారి వినియోగించుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పోలాకి వైద్యాధికారి డా. బి శ్రీనాథ్ అన్నారు. మంగళవారం పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేం ద్రం పరిధిలో డా.నల్లి రవికుమార్, ఆరోగ్య విస్తరణ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఆల్బెండజోల్- 400 మిల్లీగ్రాముల మాత్రలు అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాల లు మరియు అంగన్వాడీ కేంద్రాలలో ఉచితంగా మందులు అందజేశారు. 1-2 సంవత్సరాల వయసు గల పిల్లలకు ఒక మాత్రలో సగం, 2 సంవత్సరాలు నుండి19 సంవత్సరాల వయసు గల పిల్లలకు 1 మాత్ర ఆల్బెండజోల్ 400 మిల్లీ గ్రాములు ఇవ్వడం జరిగిందని అన్నారు. 12వ తారీఖున హాజరు కాని పిల్లలకు మరల ఈనెల 20 తేదీన అందజేస్తున్నట్లు అవగాహన కల్పించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 14 సెక్రటేరియట్ లలో ప్రభుత్వ మరియు మూడు ప్రైవేటు విద్యా సంస్థలతో పాటు మూడు జూనియర్ కళాశాలలు 65 అంగన్వాడి సెంటర్ల పరిధిలో 7320 మందికి ఆల్బెండజోల్ మాత్రాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. 7888 లక్ష్యం కాగా 7209 మందికి ఇచ్చామని దాదాపు 98 శాతం మందికి పంపిణీ పూర్తి చేసామని వివరించారు. ఆల్బెండ జోల్ మాత్రలు వినియోగం ద్వా రా ఎటువంటి దుష్పరిణామాలు కలగలేదని వివరించారు. డా.నల్లి రవికుమార్ వాష్ యువర్ హాండ్స్ అనే సంకల్పంతో ప్రతి విద్యార్థి భోజనానికి ముందు మలవిసర్జన తర్వాత కచ్చితంగా చేతులను పరిశుభ్రంగా కడుక్కోవడం ద్వారా చాలా వ్యాధుల నుండి రక్షించుకోవచ్చు అని తెలియపరిచారు. హ్యాండ్ వాష్ నిర్వహించి మధ్యాహ్నం భోజనానంతరం మాత్రలు విద్యార్థిని విద్యార్థులతో నమిలి మింగించారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి శారద ప్రిన్సిపల్ కేజీబీవీ కళాశాల, ప్రియాంక పిఈటి అధ్యాపకులు, అధ్యాపక సిబ్బంది,శ్రీమతిమోహిని శ్రీమంగం శేఖర్ బాబు వైద్యారోగ్య శాఖ సిబ్బంది ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడ పోటీలు



విశాలాంధ్ర-ఆమదాలవలస: 79 వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని, శ్రీకాకుళం జిల్లా ఏర్పడి 75 సంవత్స రాలు పూర్తి చేసు కున్న సందర్భంగా కలెక్టర్, ఆదేశాల మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆమదాలవలస ప్రిన్సిపాల్ బి. శ్యామసుందర్ ఆధ్వర్యంలో నియోజక వర్గ స్థాయిలో వివిధ రకాల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో 13 జూనియర్ కళాశాలల నుండి విద్యా ర్థిని విద్యార్థులు 260 మంది పాల్గొన్నారు . వారికి వ్యాసరచన, డిబేట్, డ్రాయింగ్ మొదలగు పోటీలలో విద్యార్థులు ఆసక్తి కనబరిచి వారి యొక్క ప్రతిభను చాటి చెప్పారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణతలుగా జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ జలుమూరు రవిబాబు, స్వామి, రేవతి, భాస్కరరావు, రాజారావు, శంకర్రావు లు వ్యవహరించి విజేతలను ప్రకటించారు. ఈ విజేతలు తిరిగి జిల్లా స్థాయిలో 14వ తేదీన శ్రీకా కుళం ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో, ఉదయం 9 గంటల సమయానికి పాల్గొనవలసి ఉంటుంది.

జన్మాష్టమి వేడుకలకు సి.ఐ, శ్రీనివాసరావుకు ఆహ్వానం

విశాలాంధ్ర-నరసన్నపేట: ఈ నెల 16వ తేదీన నిర్వ హించే శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలకు త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన విజ్ఞాన వేదిక, తలసముద్రం కమిటీ సభ్యులు సి.ఐ,ఎం.శ్రీనివాస రావుకు మంగళవారం ఆహ్వాన పత్రిక అందచేశారు. ఈ సంధర్భంగా కమిటీ అధ్యక్షులు, శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీ నుండి 23వ తేదీ వరకు నిర్వహించే శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు స్థానిక శ్రీ వేంకటేశ్వర థియేటర్ ఎదురుగా నిర్వహిస్తున్నామని, ఈ దైవ కార్యక్రమానికి తప్పకుండా హాజరై, స్వామివారి తీర్థ, ప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు, కృష్ణ, వెంకట్, రమేష్, కోట సాయిగణేష్, గుప్తరాజు, జ్యోతి, మౌనిక, నవ్యశ్రీ, భాస్కరరావుతో పాటు ఎస్.ఐ, సిహెచ్.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళాలో 145మంది ఎంపిక

విశాలాంధ్ర-నరసన్నపేట: స్థానిక పద్మావతి జూనియర్ కళాశాల ఆవరణలో మంగళవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు సుమారు 331మంది నిరుద్యోగ యువతీ, యువకులు హాజరయ్యారు. జాబ్ మేళాలో 11మంది పలు ప్రైవేటు కంపెనీల ప్రతినిధులు హాజరై, 145మంది నిరుద్యోగులను ఎంపిక చేశారు. ఈ సంధర్భంగా కళాశాల డైరక్టర్, సిహెచ్.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మెగా జాబ్ మేళాలో ఎంపికైన నిరుద్యోగ యువతకు అభినందనలు తెలియచేశారు.

సోమేశ్వర ఆలయంలో వరుణ హోమం

విశాలాంధ్ర-సోంపేట: సోంపేట పట్టణంలోని శ్రీసోమేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం వరుణ హోమాన్ని ఘనంగా నిర్వహించారు. ఋత్వికుల ఆధ్వర్యంలో అనేక మంది బ్రాహ్మణు లు ఈ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా చేపట్టారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు నెలకొనడం, రైతులు ఆకాశం వైపు ఎదురు చూస్తూ ఆందోళన చెందుతున్న పరిస్థితుల్లో వర్షం కోసం ఈ హెూమాన్ని నిర్వహించారు. మెండుగా వర్షాలు కురవాలని, పంటలు సస్యశ్యామలంగా పండాలని వరుణ దేవున్ని ప్రార్థించారు. కార్యక్రమంలో అర్చకులు సునీల్ పాణిగ్రాహి, సంతోష్ పాణిగ్రాహి, ఆలయ కమిటీ ఛైర్మన్ బుంగ సత్యం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వకృత్వ పోటీలు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: జిల్లా వజ్రోత్సవాల్లో భాగంగా నియోజకవర్గంలోని వివిధ జూనియర్ కళాశాలల విద్యార్థులకు ఎచ్చెర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం వివిధ రకాల పోటీలను నిర్వహించారు. వ్యాసరచన, వకృత్వ, డ్రాయింగ్ పోటీలను నిర్వహించి నట్టు కళాశాల ప్రిన్సిపాల్ పి.శైలజ తెలిపారు. వ్యాసరచన లో సీహెచ్. హేమ (రణస్థలం), జి.జ్ఞానేశ్వరి (ఎచ్చెర్ల), రేగిడి దుర్గాప్రసాద్ (రణస్థలం), వకృత్వంలో ఎం. హసిన్ (రణస్థలం), ఎం.దుర్గాప్రసాద్ (కొయ్యాం), బి.హేమసుందరరావు (లావేరు), డ్రాయింగ్లో కె. కీర్తన (ఎచ్చెర్ల), ఎం. భార్గవి (ఎచ్చెర్ల), సీహెచ్. లాహిరి (లావేరు) లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు.

రాయితీ ఎరువులను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: ప్రస్తుత ఖరీఫ్కు సంబంధించి పంపిణీ చేస్తున్న రాయితీ ఎరువులను సద్వినియోగం చేసుకోవాలని డీసీఎంఎస్ ఛైర్మన్ చౌదరి అవినాష్ అన్నా రు. మండలం ఫరీద్పేటలో మంగళవారం రైతులకు సబ్సిడీపై ఎరువులను పంపిణీ చేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లా డు తూ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా తొలి విడతగా రూ.7 వేలు రైతుల బ్యాంకు అకౌంట్లకు జవె మైందన్నారు. మరో పక్క సాగునీటి కాలువ ద్వారా సాగునీటి సరఫరా చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతులు ఆనం దంగా ఉన్నార న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి, స్థానిక సర్పం చ్ కొత్తకోట పూర్ణచంద్రరావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు కొత్తకోట అమ్మినాయుడు, పైడి ముఖలింగం తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవ అందనివారు సచివాలయాలను సంప్రదించండి

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: మంగళవారం సరుబు జ్జిలి మండలంలోని ఎమ్. ఆర్. ఓ. కార్యాలయం లో తాసిల్దార్ మధుసూదణ రావు పత్రికా సమావేశం నిర్వహించారు. అన్నదాత సుఖీభవ అందని రైతులు తమ పరిధిలోని సచివాలయా లను సంప్రదించాలని, రిజెక్ట్ అవ్వటానికి గల కారణాలు తెలుసుకొని అవరమైన పత్రాలు సబ్మిట్ చెయ్యాలని అన్నారు. సిబ్బంది సహక రించని యడల తాసిల్దార్ కార్యాలయానికి సంప్రదించా లని తెలిపారు. వాస్తవంగా అర్హత ఉన్నవారికి తప్పకుండా రెండో విడ త లో అన్నదాత సుఖీభవ అందుతుందని అన్నారు. ఇప్పటి వరకు ఎమ్. ఆర్. ఓ లాగిన్‌లో ఉన్న అర్జీలను ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తున్నామని, ఇంకా సమస్యల అర్జీలను సమర్పించనివారు త్వరపడా లని కోరారు.

జూనియర్ కళాశాలలో జాతీయ గ్రంథాలయ దినోత్సవం

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ గ్రంథాలయ దినోత్సవాలను ప్రిన్సిపల్ బి శ్యాంసుం దర్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహిం చారు. గ్రంథాలయ పితామహుడు డా.ఎస్.ఆర్. రంగ నాథన్ జయంతి సందర్భంగా జాతీయ గ్రంథాల య దినోత్సవం జరిగింది.ఈ మేరకు ఆయన చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులర్పించా రు. ప్రిన్సి పాల్ మాట్లాడుతూ రంగ నాథన్ గ్రంథాలయ రంగానికి చేసిన సేవలను కొనియాడారు. భవిష్యత్ తరాలకు విజ్ఞాన భాండాగారాలుగా ఉండాలన్న ఉద్దేశంతో వాటిని అభివృద్ధి చేశారని తెలి పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధ్యాపకులు శ్రీహరిరావు తో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా కు అంతరాయం

విశాలాంధ్ర-రణస్థలం: మండలం లో తే 13.08.2025 బుధవారం నాడు ఉదయం 10 గం నుండి సాయంత్రం 4 గం వరకు ఎన్‌హెచ్-16 విస్తరణకు విద్యుత్ లైన్లు మార్చుట నిమిత్తం 33/11 కే వి రణస్థలం విద్యుత్ ఉప కేంద్రంలోని 11 కేవీ రణస్థలం టౌన్ ఫీడర్ పరిధిలో గల జెఆర్ పురం ఆంజనేయస్వామి గుడి, మసీదు తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగును. కావున వినియోగదారులు సహకరించాలని రణస్థలం ఎ ఈ తిరుపతిరావు కోరారు.

ఎచ్చెర్లలో అసిరితల్లికి సారె సమర్పణ



విశాలాంధ్ర-ఎచ్చెర్ల: ఎచ్చెర్లలోని అసిరితల్లి గ్రామ దేవతకు గ్రామ ప్రజలు సారెను సమర్పించారు. ఖరీఫ్ సీజన్లో వర్షాలు బాగా క రవాలని, వంటలు బాగా పండాలని వేడుకుంటూ అమ్మవారికి వివిధ పిండివంటల తో పూజలు చేశారు. గ్రామంలోని ముత్తైద లవులంతా ఊరేగింపుగా అమ్మవారి గుడికి వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు.

ఘనంగా రంగనాధన్ జయంతి

విశాలాంధ్ర-నందిగాం: స్థానిక శాఖా గ్రం థాలయంలో ఎస్ఆర్ రంగనాథన్ 132వ జ యంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి గ్రంథ పాలకులు సత్తారు ఉదయకిరణ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాఠకులు పాల్గొన్నారు.

సెమిస్టర్ పరీక్షలను సక్రమంగా నిర్వర్తించాలి

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ కేంద్రంగా నిర్వహిస్తున్న మూడు, ఐదేళ్ల న్యాయ కోర్సుకు సంబంధించి వివిధ సెమిస్టర్ పరీక్షలను వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని మంగళవారం పరిశీలించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు, మాల్ ప్రాక్టీస్ లేకుండా చూడాలని సిబ్బందిని వీసీ సూచించారు. మూడేళ్ల లా కోర్సుకు చెందిన ఆరో సెమిస్టర్, ఐదేళ్ల లా కోర్సుకు చెందిన 10వ సెమిస్టర్ పరీక్షలు బుధవారంతో ముగియనున్నాయి. మూడేళ్ల కోర్సుకు చెందిన 4వ సెమిస్టర్, ఐదేళ్లకు చెం దిన 8వ సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 18వ తేదీ వరకు కొనసాగుతాయి. మూడేళ్ల కోర్సుకు చెందిన రెండో సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 19న ప్రారంభమై 26వ తేదీ వరకు నిర్వహిస్తారు. వర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ బి. అడ్డయ్య ఈ పరీక్షలకు చీఫ్ సూపరింటెం డెంట్గా వ్యవహరిస్తున్నారు.

జె బి టి పాఠశాల ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-జలుమూరు: సారవకోట మండ లం అవలింగి జేబీటీ పాఠశాల ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆగస్టు 15, 16 ప్రభుత్వ సెలవు దినములు కనుక ముందస్తుగా ఈ వేడుకలు నిర్వహించినట్లు పాఠశాల వ్యవస్థాపకులు జోగు మహంతి మో హన్ గాంధీ తెలిపారు. పలువురు విద్యార్థినిలు గోపాల గోపిక వేషాలతో నృత ప్రదర్శనలు పలువురుని ఆకట్టుకున్నాయి. హిందూ సాంప్రదాయ ప్రకారం కృష్ణాష్టమి ఎంతో పవిత్రమైనదని భావితరాల వారికి తెలియజేయవలసిన బాధ్యత మనపై ఉందని మోహన్ గాంధీ అన్నారు.

అధ్యంతం అలరించిన విద్యార్థి మేలుకో ఏకపాత్రాభినయం.



విశాలాంధ్ర-కవిటి: సోంపేటలో గల మహర్షి విద్యా నికేతన్ లో బి. గొనవపుట్టుగ గ్రామానికి చెందిన సీనియర్ బుర్రకథ కళాకారుడు బాలక లోకనాథం ప్రదర్శించిన విద్యార్థి మేలుకో ఏకపాత్రాభినయం అధ్యంతం ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా బాల్య వివాహలు-అనర్థాలు, ట్రాఫిక్ నిబంధనలు, చెట్లు పెంపకంతో లాభాలు,పొదుపు తో జీవితాలు మలుపు, తల్లిదండ్రులు, గురువులు, పెద్దలను గౌరవించడం, సెల్ ఫోన్ వలన నష్టాలు తదితర అంశముల పై ఏకపాత్రాభినయం ద్వారా బాలక లోకనాథం నటనతో నవరసాలు పండించి విద్యార్థులకు అవగా హన కలిగించారు. ఈ ఏకపాత్రాభినయానికి సంగీతం బెందాళం రాజేష్ అందించారు. ఈ కార్యక్రమం వీక్షకులకు ఎంతగానో ఆకట్టుకుంది.

పెంటూరులో పొలం పిలుస్తుంది కార్యక్రమం

విశాలాంధ్ర-నందిగాం: మండలం నందిగాం: పెంటు రులో వరిలో యాజమాన్య పద్ధతులను పాటించాలని కలుపు మొక్కలను తొందరగా తీయాలని వ్యవసాయ అధికారి పెయ్యల శ్రీకాంత్ వర్మ అన్నారు. రైతులందరూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన వినియోగించుకోవాలని కోరారు. ఆర్.బి.కెలో వి ఏ లు అన్నదాత సుఖీభవ గ్రీవెన్స్ లో పడనవాళ్ళకి వ్యవసాయ అధికారులు గానీ అర్జికేలను కానీ సంప్రదించాలని తెలియజేశారు.

ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో థాంక్యూ సీఎం సర్ ప్రోగ్రాం

విశాలాంధ్ర-రణస్థలం: ఎచ్చెర్ల నియోజకవర్గం లో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అర్హులైన 25 కుటుంబాలకు రూ. 22 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అందజేశారు. ఆపదలో అండగా నిలిచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేస్తూ థాంక్యూ సీఎం సర్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసారు. ప్రజా సంక్షేమమే తమ ధ్యేయమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎన్ఈఆర్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలు ప్రజలకు అండగా నిలుస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో డీసీఎం ఎస్ ఛైర్మన్ చౌదరి అవినాష్, ముప్పిడి సురేష్, కుమరాపు రవికుమార్, లంక శ్యామలరావు, పిసిని జగన్నాథం నాయుడు, పిన్నింటి మధుబాబు, కూనబిల్లి దామోదరరావు, పిన్నింటి బానోజీనాయుడు, మహంతి అనంత్, బెవర జగన్, పైడి అప్పడుదొర, ఆసిరినాయుడు, మైలపల్లి పోలీస్, దుమ్ము అశోక్, బాలి శ్రీను, ముక్కు ఆదినారాయణ, దన్నాన వంశీ, దన్నాన రవీంద్ర తదితరులు ఉన్నారు.

నిరుద్యోగ యువతకు ఉద్యోగం కల్పించేందుకే జాబ్ మేళా

ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర-నరసన్నపేట: రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగాలను కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, చంద్రబాబునాయుడు జాబ్ మేళాలను ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అన్నారు. మంగళవారం స్థానిక పద్మావతి జూనియర్ కళాశాల ఆవరణలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే, రమణమూర్తి మాట్లాడుతూ ఈ మేళాను ప్రతీ నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం నియోజకవర్గ టీడిపి ఇంఛార్జ్, బగ్గు అర్చన మాట్లాడుతూ గతంలో నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం కంపెనీల చుట్టూ తిరిగి నిరీక్షించేవారని, నేడు కూటమి ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో కంపెనీలే మన వద్దకు వచ్చి, వారికి కావాల్సిన అభ్యర్థులను ఎంపిక చేసుకొనే విధంగా పరిస్థితులు మెరుగుపడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి, ఉరిటి సాయికుమార్, తహశీల్దార్, టి.సత్యన్నారాయణ, వ్యక్తిత్వ వికాస నిపుణులు, మాకెన సతీష్, మేజర్ పంచాయితీ వైస్ సర్పంచ్, సాసుపల్లి కృష్ణబాబు, కళింగ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్, రోణంకి కృష్ణంనాయుడు, టిడిపి నాయకులు, భైరి భాస్కరరావు, గొద్దు చిట్టిబాబు, కింజరాపు రామారావు, బోయిన సతీష్, గొలివి రామారావు, బతకల సంతోషి, సరివల్లి మధు, పూతి రమణ, పీస కృష్ణ, జామి వెంకటరావు, బెవర రాము, తాళాభక్తుల గోవిందరావు, బలగ ప్రహర్షకుమార్, బెవర శివకుమార్, వూణ్ణ వేంకటేశ్వరరావు, కళాశాల డైరక్టర్లు, సిహెచ్. దుర్గాప్రసాద్, పాగోటి రామచంద్రరావు పాల్గొన్నారు.

ఆక్రమణలకు అడ్డులేదు - చెరువు గర్భాలకు దిక్కులేదు

మండలంలో కనుమరుగవుతున్న పలుచెరువులు.
ఆయకట్టుదారులకు పెరుగుతున్న సాగు నీటి కష్టాలు.

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: మండలంలో ఆక్రములకు అడ్డు లేకుండా పోయింది. ఆక్రమణకు కాదేది అనర్హం అన్న చందాన ఎవరికి ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ బాగా వేసేస్తున్నారు. దీంతో ముఖ్యంగా చెరువులు, బందలు, కోనేరులు వంటివి కూడా నామరూపాలు లేకుండా పోతున్నాయి. ఇటీవల కోటబొమ్మల పంచాయతీ పరిధిలో గల సర్వేనెంబర్ 237/2 లో సుమారు రెండు ఎకరాలు విస్తీర్ణంలో గల చిన్నాన్న కర్ర అనే చెరువు కబ్జాకు గురైంది. అంచెలంచెలుగా చెరువు ఆక్రమిస్తూ సురువు గర్భాన్ని ఇప్పుడు పూర్తిగా మట్టితో పూర్తి వేశారు. ఈ చెరువు కింద సుమారు 45 ఎకరాలు హేయ్ కొట్టు సాగవుతుండేది. ఇప్పుడు చెరువు పూర్తిగా నామరూపాలు లేకుండా పోవడంతో కింద రైతులు సాగునీటి కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. కొంత భాగం వంశధార కాలువ ద్వారా వస్తున్న నీరు కలుస్తుండటంతో కొంత ఊరట కలుగుతుంది. అయితే మిగతా వర్షాధారం కావాల్సినా పరిస్థితులు ఏర్పడ్డాయి. దీనిపై ఇప్పటికే స్థానికుల కొంతమంది స్థానిక రెవె న్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా అతి గోప్యంగా పరిశీలించిన అధికా రులు ఇప్పటికే పనులు నిలుపుదల చేశారు. అయితే స్థానికంగా దీర్ఘకా లికంగా పనిచేస్తున్న కొంతమంది రెవెన్యూ సిబ్బందికి అసలు ఈ చెరువు పేరుగాని, దాని విస్తీర్ణం గాని, దాని సర్వే నెంబర్ గాని తెలియని పరిస్థితిలో ఉండటం గమనార్హం. ఇటువంటి నేపథ్యంలోనే చెరువులు, బందలు, కోనే రులు కేవలం రెవెన్యూ రికార్డుల్లోనే కనిపిస్తున్నాయి తప్ప పరిసర ప్రాంతాల్లో వాటిని నామరూపాలే కనుమరుగయ్యేయి. ఇప్పటికైనా అధికారులు ఇటువంటి ఆక్రమణలపై దృష్టి సాధించకపోతే రానున్న రోజుల్లో రైతుకు సాగునీరు కరువయ్యే పరిస్థితులు ఏర్పడనున్నాయి అని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై స్థానిక తాసిల్దార్ అప్పలరాజును వివరణ కోరగా ఇటీవలే తనదృష్టికి వచ్చిందనిపరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అక్రమ నిర్మాణాలు తొలగించి సాగునీరు అందించండి

- రైతులు ఆర్డీవోకి వినతి

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలోని అక్కవరం, శ్యామ సుందరాపురం, చల్లపేట, విక్రంపురం, తిర్లంగి గ్రామాల రైతాంగం మొత్తం ఖరీఫ్ సీజన్లో వరినాటు లేక పొలంలో వేసిన వరి ఎదలు, నారుమడులుకు నీరు లేక ఎండిపోతున్నాయని రైతులు ఆర్డీవోకి మంగళవారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ 48 ఆర్ ప్రధాన కాలువ నుండి 46 ఆర్ సవరపేట మేజర్ కాలువ పురాతనం నుండి ఉందని, కానీ ఆ కాలువపై ఉండవలసి ఉన్న చోట సరైన డోర్లు లేక, ఉన్నదానిని మరమ్మత్తులు లేక ఉన్నాయని వాటిని మరమ్మత్తులు చేయించాలని అన్నారు. కాలువకు మొదట మదుము వద్ద డోర్ లేదని, 46 ఆర్ కాలువ డోర్ నుండి సుమారు 500 మీటర్ల దూరంలో ఉన్న తిర్లంగి పెద్ద చెరువులకు ఆ నీరు వృధాగా పోతుందని, ఆ డోర్ ను వేయించాలని కోరారు. 46 ఆర్ మేఘవరం నుండి అక్కవరం వరకు ఉన్న కాలువ తిర్లంగి గ్రామ సమీపంలో రైల్వే క్రాసింగ్ నుండి తిర్లంగి వజ్జ జగన్నాథం తోట వరకు పూర్తిగా కాలువ గట్లపైన ఇరువైపులా పాకలు, షెడ్డులు, బాత్రూములు అక్రమంగా నిర్మించుకున్నారని వివరించారు. గట్టుపై ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించి 46 ఆర్ కాలువ నుండి 6 ఎల్ కాలువను పూడికలు తీపించి మరమ్మత్తులు చేయించి రైతులుకు సాగునీరు అందించాలని ఈ సందర్భంగా ఆ గ్రామాల రైతులు ఆర్డీవోకి కోరారు. ఆర్డీవో రైతులు పట్ల సానుకూలంగా స్పందించి వెంటనే స్థానిక ఈఈ శేఖర్ ను ఫోన్ ద్వారా సంబంధిత కాలువను వెంటనే పరిశీలించాలని ఆదేశించారు. ఈఈ రైతులతో కలిసి కాలువను పరిశీలించి త్వరలోనే అక్రమ నిర్మాణాలు తొలగించి సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అక్కవ రం సర్పంచ్ ప్రతినిధి పొట్నూరు అప్పలనాయుడు, ఎంపీటీసీ గుంట రాజేష్, గుంట చంద్ర శేఖర రావు, పొట్నూరు ఆనందరావు, గుంట నాగభూషణరావు, ఎస్ సతీష్, పొట్నూరు వినాయకరావు, పొట్నూరు హరి, సంబంధిత గ్రామాల రైతులు, అధికారులు పాల్గొన్నారు.

శక్తి యాప్ కోసం అవగాహన

విశాలాంధ్ర-నందిగాం: మండలం కాపుతెంబూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శక్తి యాప్ టెక్కలి డివిజన్ ఇన్చార్జి గిరిధర్ ఆధ్వర్యంలో మంగళవారం శక్తి యాప్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలాకి జానకిరామయ్య తదితరులు పాల్గొన్నారు.

జగన్మోహన్ రెడ్డి దృష్టికి కార్యకర్తల కష్టాలు

విశాలాంధ్ర-టెక్కలి: వైయస్సార్సీపి పార్టీ కార్యకర్తలపై టిడిపి నాయకులు చేస్తున్న దాడులు, పోలీసుల ద్వారా వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, సానుభూతి పరులపై బనాయిస్తున్న అక్రమ కేసుల విషయమై వైసిపి పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి వైసిపి టెక్కలి నియోజకవర్గం ఇన్చార్జ్ పేరాడ తిలక్ తీసుకెళ్లారు. మంగళవారం తాడేపల్లి లోని క్యాంప్ కార్యాలయంలో జగన్మోహన్ రెడ్డి ని తిలక్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్రమ కేసులు బనాయించి వైసిపి కార్యకర్తలను వేధిస్తున్నారని, తమకు అనుకూలమైన అధికారుల ద్వారా పంచాయతీలు, మండల పరిషత్ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకుండా అడ్డుకుంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని వివరించారు. మూలపేట పోర్టు నిర్వాసితులైన మూలపేట, విష్ణు చక్రం గ్రామస్తులకు పోర్టు నుంచి రావలసిన బకాయిలు విడుదల కాకుండా అడ్డుపడుతున్న ఉన్నారని పరిహారంపై నిలదీస్తున్న వారిని పై కేసులు పెడుతున్నారని జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన జగన్ మూలపేట, విష్ణు చక్రం గ్రామాలకు చెందిన వారిని తాడేపల్లి తీసుకురమ్మని చెప్పినట్టు తెలిపారు. అలాగే నియోజకవర్గంలో సంస్థగతంగా పార్టీ నిర్మాణం గ్రామ కమిటీలు, మండల, నియోజక వర్గస్థాయి కమిటీలు పూర్తి చేయడం జరిగిందని, వెన్నుపోటు కార్యక్రమం బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం టెక్కలి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున చేపట్టినట్లు జగన్మోహన్ రెడ్డికి తిలక్ వివరించగా నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తుండడం పట్ల తిలక్ ను జగన్మోహన్ రెడ్డి అభినందించారు.

రాజుల చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే, రమణమూర్తి

విశాలాంధ్ర-నరసన్నపేట: పట్టణంలో రాజుల చెరువును ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తితో పాటు సుడా చైర్మన్, కొరికాన రవికుమార్, నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జ్, బలగ ప్రవీణ్‌కుమార్ మంగళవారం పరిశీలించారు. ఈ సంధర్భంగా సుడా చైర్మన్, రవికుమార్, ఎమ్మెల్యే, రమణమూర్తితో మాట్లాడుతూ రాజుల చెరువు గతంలో ప్రజల దాహార్తిని తీర్చేదని, నేడు చెరువు పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. ఈ విషయమై స్పందించిన ఎమ్మెల్యే, రమణమూర్తి గత 2014వ సంవత్సరంలో ఎమ్మెల్యేగా ఎన్నికయినపుడు రాజుల చెరువును పర్యాటక కేంద్రంగా చేయాలనే ఆలోచనతో చెరువు నాలుగు వైపులా ఆక్రమణలు చేయకుండా గుంతలు త్రవ్వి రక్షణ గోడ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. అనంతరం వచ్చిన వైకాప ప్రభుత్వం చెరువుకు ఒక్క పైసా కూడా విదల్చకుండా కాలయాపన చేసిందని, నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి, చంద్రబాబునా యు డు దృష్టిలో పెట్టామ ని, త్వరలో చెరువు ను అభివృద్ధి చేసేం దుకు ప్రతిపాదనలు తయారు చేసేందుకు అధికారులను ఆదేశించామని అన్నారు. కూటమి ప్రభుత్వం హాయాంలో రాజుల చెరువు అభివృద్ధి పరిచేందుకు ఉమ్మడిగా కృషి చేద్దామని సుడా చైర్మన్, రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్, టి.సత్యన్నారాయణ, నియోజకవర్గ టీడిపి ఇంఛార్జ్, బగ్గు అర్చన, టీడిపి నాయకులు, భైరి భాస్కరరావు, కింజరాపు రామారావు, బోయిన సతీష్, సరిపల్లి మధు, జామి వెంకటరావు, పీస కృష్ణ, పూతి రమణ, బెవర రాము, తాళాభక్తుల గోవిందరావు, కోరాడ రామచంద్రరావు పాల్గొన్నారు.